ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఉదయం ** Regd. A-309

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందాలు

	నెలకు రూ.	కోర్టు రూ.	వత్సరం రూ.
సంవత్సరానికి	30.60	30.00	36.00
అర సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

కడుపు నొప్పి
వాతంవల్ల, చెల్మలవల్ల, శాశ్వత, ప్లీహములు చెడుట వల్లవచ్చు కడుపు నొప్పులు. కడుపులో పుండ్లు అపరేషన్ లేకుండ ఎప్పటికీ తిరిగి రాకుండ బాగుచేయబడును.
శ్రీ సాయి వైద్యశాల
8-8-889, కాచిగూడ రోడ్ (వైశ్యబ్యాంక్ ఎదటివీధి) కాచిగూడ, హైదరాబాద్
బ్రాంచీలు హనుమకొండ (బస్టాండ్ ప్రక్కన) కర్నూలు, తాజ్‌మహల్ హోటల్
(B.A.P.)

111199

సంపుటి 5 : సంచిక 275 ★ సికిందరాబాద్ 8-7-1965 గురువారం ★ 4 పేజీలు : 7 పైసలు

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ ఒడంబడికకు ఇండియా నేటికీ సిద్ధమే

ప్రధానిలాల్ బహాదుర్ పునరుద్ఘాటన

సంఘర్షణలను నివారించడమే వన విధానమని స్పష్టీకరణ

నాగపూర్, జూలై 7 (పి. టి. ఐ)

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సందిచేసుకోవడానికి భారతదేశం ఇప్పటికీ సిద్ధంగానే ఉన్నదని ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడిక్కడ పునరుద్ఘాటించారు.

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ అనేక సంవత్సరాలక్రితం యీ నిర్యుద్ధ సంధి ప్రతిపాదనను చేసినప్పటికీ ప్రతిపాదనకు కట్టుబడే ఉంటుందని దీనిని పాకిస్తాన్ ఇప్పుడైనా బాగుమోదించవచ్చునని ప్రధాని అన్నారు.

నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి పైవిధంగా అన్నారు. నిర్యుద్ధ సంధివల్ల ఉభయదేశాలకు గొప్పలాభం ఉండగలదని, పొరుగుదేశాలైన రెండు రాజ్యాలు ఎప్పుడూ సంఘర్షణలకు తలపడుతూ ఉండలేవని ఆయన అన్నారు.

"సంఘర్షణలను రేకెత్తించే వాతావరణాన్ని నేను సృష్టించలేను" అని ప్రధాని అన్నారు.

కచ్‌లో జరిగిన పోరాట విరమణ ఒప్పందాన్ని గూర్చి ప్రధాని వివరించారు ఈ ఒప్పందంపై సంతకాలు చేయడం వల్ల భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు సార్వభౌమాధికారానికి భంగంకాబట్టి లేదని ఆయన ఉద్ఘాటించారు.

పూర్వ పరిస్థితి పునరుద్ధరణకు పాకిస్తాన్ అంగీకరించింది. భారత దేశం ఒప్పందంపై సంతకం చేయకూడదనడంలో అర్థంలేదుఅని ప్రధాని అన్నారు

గోవా విలీనీకరణ సమస్య

పొరుగు రాష్ట్రాలతో గోవా విలీనీకరణ మిశ్రమిలి తీవ్రమైన సమస్యగా పరిణమించినదని ఆయన అన్నారు. గోవా విలీనీకరణ గూర్చి తుదినిర్ణయం గైకొనేముందుగా వివిధ దృక్పథాల నుండి దానిని పరిశీలించాలి.

గోవా సమస్యపై కేంద్రం తన అభిప్రాయాలను ప్రకటించే ముందుగా సమస్యతో సంబంధం గల రాష్ట్రాలు తమ అభిప్రాయాలను చెల్లడించాలని ప్రధాని అన్నారు.

మైసూరు మహారాష్ట్ర సరిహద్దును గూర్చి కూడా తాను ఆయా రాష్ట్రాల ప్రతినిధులతో 15 రోజులలోగా చర్చలు జరపగలనని ప్రధాని చెప్పారు.

ఈ సమస్యపై ఇక జాప్యం చేయ్యదలచుకోలేదని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధి

రాబోవు ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి సాధ్యమైనంతఎక్కువ మొత్తం కేటాయించడం జరుగుతుందని ఈ మేరకు గట్టినిర్ణయం గైకొనడం జరిగిందని, దానికి తిరుగు లేదని ప్రధాని అన్నారు.

రాబోవు ప్రణాళికాకాలంలో రైతులకు ఆర్థిక సహాయంతో సహా అన్నివిధాలా ప్రోత్సాహంఇవ్వడంజరుగుతుంది. ప్రతి పంచవర్షం రీతాకం చొప్పున వ్యవసాయోత్పత్తులు పెరిగిన పక్షంలో దిగుమతులను పూర్తిగా నిలిపివేయవచ్చు అని ప్రధాని అన్నారు.

నాగపూర్ పురపాలక సంఘం ప్రధానికి ఒక సన్మాన పత్రం సమర్పించినది.

కచ్‌ఒప్పందం కేవలం రాష్ట్రాలకు సంబంధించినదని, సమస్యను శాశ్వతంగా ట్రిబ్యునలు పరిష్కరించగలదని, సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ ప్రధానిఅన్నారు. సమస్యలను ట్రిబ్యునల్ నిర్ణయాలకు నివేదించడమనే విషయం కొత్త కాదని భారత పాకిస్తాన్ దేశాలు ఇదివరకు కుదుర్చుకున్న ఒప్పందాలలో కూడా ఇందుకు అవకాశం ఉన్నదని ప్రధాని అన్నారు.

వినోబాతో సమావేశం

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు పౌనార్ ఆశ్రమానికివెళ్ళి ఆచార్య వినోబాభావేతో సుమారు 100 నిముషాలపాటు చర్చలు జరిపారు. చర్చల సమయంలో అక్కడ ఇతరులెవ్వరూ లేరు చర్చలు సంతృప్తికరంగాసాగాయని ప్రధాని చెప్పారు

ఢిల్లీ ప్రయాణం వాయిదా

నేడిక్కడ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లవలసిన ప్రధాని శాస్త్రి, రేపు మధ్యాహ్నంవరకు తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

నాగపూర్ సమీపంలోని పంచాయతీలు పనిచేస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించడానికే ఆయన తనప్రయాణం వాయిదా వేసుకున్నారు.

అమెరికా స్వాతంత్ర్య ఉత్సవ ప్రమాదాలలో 351 మంది మరణం

చికాగో, జూలై 7 (రాయిటర్)

అమెరికా స్వాతంత్ర్య వారోత్సవపు మూడు రోజుల్లోనూ కారు ప్రమాదాల్లో 351 మంది చనిపోయారని తెలియ వచ్చింది.

మృతులసంఖ్య గత సంవత్సరంలో కంటే ఎక్కువగా యుంది గత సంవత్సరం, 504 మంది చనిపోయారు.

కారు ప్రమాదాల్లో చనిపోయినవారు గాక, పడవ షికారుల్లో ప్రమాదాలవల్ల 35 మంది చనిపోయారు.



హైదరాబాద్‌లోని ప్రాచీన వస్త్రాల భాండాగారానికి ప్రధాని లాల్‌బహాదుర్ శాస్త్రి యీ నెల 6వ తేదీన ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

మంత్రులపై ఆరోపణల విచారణకు నూతన విధానం

ఉన్నతస్థాయిలో పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 7 (పి టి ఐ)

మంత్రులపై వచ్చిన ఆరోపణల విచారణకు ఒక కొత్త విధానాన్ని గూర్చి విధాన నిర్ణయ స్థాయిలో పరిశీలన జరుగుతున్నది.

అవినీతి వ్యవహారాలపై పార్లమెంటులో చలరేగిన వివాదం ధృష్టాన్తం. మంత్రులపై వచ్చిన ఫిర్యాదులను కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం కాక మరొక సంస్థ విచారణ జరుపవచ్చునని శ్రీనందా చేసిన సూచన ఆధారంగా యీ నూతన విధానాన్ని రూపొందిస్తున్నటు తెలుస్తున్నది.

మంత్రులపై వచ్చిన ఫిర్యాదులను దర్యాప్తు చేయడానికై 8పైబడిన జడ్జీలతో కూడిన ఒక చిన్న అఖిల భారత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలని విధాన నిర్ణయ స్థాయిలో యోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

కచ్ ఒప్పందంపట్ల మితవాదకమ్యూనిస్టు పార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 7 (పిటిఐ)

భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాద) జాతీయ కార్యవర్గం సమావేశం నేడిక్కడ ప్రారంభమయినది.

భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ, కచ్ ఒప్పందంపై నేడు చర్చ ప్రారంభించారు. ఈ చర్చ రేపుకూడా కొనసాగుతుంది.

కాల్పుల విరమణ ఒప్పందం అనేక చిక్కులతో కూడియున్నదని, ఈ విషయంలో కమ్యూనిస్టు పార్టీ ఎంతో ఆందోళన చెందుతున్నదని పార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కచ్ ఒప్పందానికి సంబంధించిన మొత్తంవ్యవహారంలో బ్రిటిష్‌సామ్రాజ్యవాదుల కోక్యం ఉండడం కూడా ఈ ఆందోళనకు కారణమని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక 'న్యూ ఏజ్' వార పత్రిక కచ్ లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని సమర్థించిన విషయం ఆయన దృష్టికి తీసుకొనిరాగా, అది ఆలోచించి తీసుకున్న నిర్ణయం కాదనీ మా ఏజ్‌లో వ్యాసం పార్టీ అభిప్రాయాన్ని ప్రతిబింబించలేకపోయిందనీ ఆయన అన్నారు.

రాజకీయ రంగంలో సమాజిక పరిణామాలపై సాధారణంగా 'న్యూ ఏజ్' పత్రిక వ్యాఖ్యానిస్తూ ఉంటుందనీ, ఈ సమస్యపై వ్యాఖ్యానించినప్పుడు మాత్రం ఈ సమస్యను అన్ని దృక్కోణాలనుండి క్షుణంగా పరిశీలించడం జరుగలేదని ఆయన చెప్పారు.

చర్చకు ఉపక్రమించేముందు, మృతసిద్ధ కార్మిక నాయకులు టి. బి. విఠల్ రావు, బి.డి పరాన్ పంజాబీ రచయిత హీరాసింగ్ ధాప్‌ల మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానాలను ఆమోదించారు.

ఆహార సమస్య, సమ్మెలు అతివాద కమ్యూనిస్టుపట్ల అనుసరించదగు వైఖరి, ఒరిస్సా ఎన్నికలు. సంస్థాగతమైన ఇతర వ్యవహారాలను ఈ సమావేశం చర్చిస్తుంది.

నేటి సమావేశంలో శ్రీ భూపేష్ గుప్తపాల్గొనలేదనీ,ఈవిషయంలో ఆయన నుండి ఒక లేఖ చేరినదనీ పార్టీ ప్రతినిధి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు

ఈ లేఖలోని అంశాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

రాజీనామాను జాతీయమండలిఆమోదించే వరకు ఏసభ్యుడు కూడా తన సభ్యత్వం కోల్పోడనీ, భూపేష్‌గుప్తా రాజీనామాలేఖను జాతీయకార్యవర్గం చర్చిస్తుందనీ ఆయన తెలియజేశారు.

అత్యవసర పరిస్థితి పేరట ప్రభుత్వం స్వీకరించిన అధికారాల విషయంలో భూపేష్‌గుప్త తీవ్రవైఖరి అవలంబిస్తున్నారనీ, ప్రభుత్వం రాజకీయ ఖైదీలనందరినీ వెంటనే విడుదలచేయాలనికోరుతున్నారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

నందాకు అతని ప్రభుత్వానికి దేశంలో పార్లమెంటరీ విధానాన్ని విచ్ఛిన్నం చేయడానికై వారు చేస్తున్న కుటిలయత్నాలకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడాలని శ్రీ భూపేష్ గుప్త చెప్పినట్టు తెలుస్తున్నది.

వియత్నామ్ యుద్ధాన్ని విస్తృతపరిస్తే నేరుగా రష్యా జోక్యం

అమెరికాకు ప్రావ్దా హెచ్చరిక

మాస్కో, జూలై 7 (పి.ఎ.రాయిటర్)

వియత్నామ్‌లోయుద్ధాన్ని అమెరికా విస్తృతపరిచే రష్యా నేరుగా రంగంలో దిగవలసివస్తుందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు హెచ్చరించింది

సోవియట్ యూనియన్, తదితర సోషలిస్ట్ దేశాలన్ని వియత్నామ్ ప్రజలకు వివిధ రూపాలలో ఇతోధికంగా సహాయంఅందజేస్తున్నాయనిప్రావ్దాలో ప్రచురితమైన ఒక వ్యాసంలో రచయిత పేర్కొన్నట్టు టాస్ ప్రకటించింది

అమెరికా తన దురాక్రమణ చర్యలు తీవ్రతరంచేస్తే సహజంగానే ఈ సహాయం అధికమవుతుందనీ ప్రావ్దా హెచ్చరించింది

వియత్నామ్‌లో సంభవించే ప్రమాదభరితమైన పరిణామాలకు అమెరికా ఆగ్నేయాసియాలో దురాక్రమణ వైఖరిని అవలంభిస్తున్న ఇతర రాజ్యాలే బాధ్యత వహించవలసి ఉంటుందని ఒక పరిశీలకుడు తన వ్యాసంలో పేర్కొన్నారు.

యుద్ధాన్ని ఎంత విస్తృత పరిస్తే "దురాక్రమణదారు పరాజయం" అంతతర్యమని ఇప్పటికైనా గుర్తించటం అవసరమని ఆ పత్రిక హెచ్చరించింది.

అమెరికానుండి అదనపుబలాల తరలింపు

సైగాన్: కమ్యూనిస్టు గెరిల్లాలపై ఈ వర్షాకాలంలో విరోచితాన్ని తీవ్రతరం చేసినకారణంగా మరి ఎనిమిదివేల మంది సైగాకైనికులను దక్షిణ వియత్నామ్‌కు అమెరికా నేడు పంపింది. వీరితో దక్షిణవియత్నామ్‌లో అమెరికా సైనికుల సంఖ్య 60 వేలకు పెరిగింది.

ఇది ఇలా ఉండగావియత్నామ్‌లో గెరిల్లాలకు కంచుకోట అయిన 'డి'మండల ప్రాంతంపై అమెరికా విమానాలు నేడు బాంబుల వర్షం కురిపించాయి అమెరికా ఆస్ట్రేలియాలకు చెందిన 1600 మంది సైనికులు ఆటవీ మయమైన ఈప్రాంతంలో గెరిల్లాల కోసం అన్వేషణ సాగిస్తున్నారు.

సాధించిన అభివృద్ధిని గట్టిపరచుకోవాలని ప్రపంచ బ్యాంక్ సలహా

ఇండియా నాలుగవ ప్రణాళిక వ్యయభారం తగ్గించడం మంచిదని సూచన

న్యూఢిల్లీ, జూలై 7 (యు.ఎన్ ఐ.)

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలలోనూ సాధించిన అభివృద్ధిని గట్టిపరచుకొంటూ కొంతకాలం గడవవలసిందిగా ప్రపంచ బ్యాంకు ఇండియాకు సూచించినట్టు తెలుస్తున్నది.

ప్రపంచ బ్యాంక్ నుండి ఇటీవల వచ్చిన ఒక లేఖలో పై విషయాన్ని పేర్కొన్నారు.

రాబోవు పంచవర్ష ప్రణాళికను వాయిదా వేసుకునవలసిందిగా ప్రపంచ బ్యాంకు ఖండితంగా సూచించకపోయినప్పటికీ, ఇప్పటివరకు నిర్మించుకున్న ప్రాజెక్టులుగరిష్ట స్థాయిలో లభించేటట్టు అభివృద్ధి పరచుకొనడానికి గాను కొన్ని సంవత్సరాల కాలం వినియోగించవలసిందిగాప్రపంచ బ్యాంకు స్పష్టంగా సూచించినది.

రాబోవు పంచవర్ష ప్రణాళిక వ్యయపరిమితిని తగ్గించుకొనవలసిందిగా ప్రపంచ బ్యాంకు ధ్వనింపజేసినదని ఇక్కడ అనుకుంటున్నారు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులను తగ్గించడం మంచిదని కూడా ప్రపంచ బ్యాంకు అభిప్రాయపడుతున్నదని ఇక్కడి వర్గాలవారు చెబుతున్నారు.

లోటుదారిద్రవ్య విధానాన్ని అవలంబించరాదని కూడా ప్రపంచ బ్యాంకు ఇండియాకు సలహా ఇచ్చింది.

దేశంలో ఇరిగేషన్ వనరులను వద్వినియోగం చేయాలని. ఇంతవరకు ఈ రంగంలో జరిగిన కృషి సంతృప్తికరంగా లేదని ప్రపంచ బ్యాంకు అభిప్రాయపడినది.

ప్రపంచ బ్యాంకు భారతదేశంలో పెట్టుబడి పెట్టినంత మొత్తం మరే దేశంలోనూ పెట్టలేదు.

యం. ఏ., యం. ఎస్‌సి., పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూలై 7

గత మార్చినెలలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ యం. ఏ. (ప్రీవియస్) స్టాటిస్టిక్స్ ఎకనమిక్స్, యం. ఎస్‌సి. (ప్రీవియస్) స్టాటిస్టిక్స్, యం. ఏ. (ఫైనల్) సైకాలజీ, ఎకనమిక్స్ యం.ఎస్‌సి. (ఫైనల్) ఫిజిక్స్ పరీక్షల ఫలితాలు ఈ నెల 9వ తేదీ శుక్రవారం పాటి పత్రికలలో ప్రకటిత మవుతాయి.

మల్టిపర్పస్ కెమిస్ట్రీ రెండవసారి పరీక్షా ఫలితాలు 9న ప్రకటన

హైదరాబాదు, జూలై 7

తెలంగాణా ప్రాంతానికి చెందిన హెచ్.ఎస్.సి. మల్టిపర్పస్ విద్యార్థుల కొరకు రెండవ పర్యాయం జరిపిన కెమిస్ట్రీ (తెలుగు) పరీక్షకు హాజరైన అభ్యర్థుల పరీక్షా ఫలితాలు ఈనెల 9న ప్రకటిస్తారు.

పరీక్షా ఫలితాలు ప్రకటితమైన తర్వాత మార్కుల పట్టికలు పొందకోరు అభ్యర్థులు వాటి కొరకు విడివిడిగా 3 రూపాయల చలాన్‌ను హైదరాబాదులోని ప్రభుత్వ పరీక్షల కమిషనర్ కార్యాలయానికిపంపవలెను.

పరదలు తీర్చిన అధ్యాత్మికత సమస్య

హైదరాబాద్ జూలై 7 (యు ఎన్. ఐ)

బాగార్జున లోయలోని యేలేశ్వరం క్షేత్రవాసులలో పద్మాసనంవేసుకుకూర్చున్న స్థితిలో బయట పడిన రెండు అస్థిపంజరాలు భద్ర ప్రదేశానికి తరలించే ముందుగానే కృష్ణానది పరదలలో కొట్టుకు పోయినవి. ఈ అస్థిపంజరాల కపాల భాగం పగిలి ఉన్నది.

బ్రహ్మరంధ్రం గుండా ప్రాణాలను త్యజించడం అలవరచుకున్న, పశుపతి సంప్రదాయానికి చెందిన బౌద్ధ భిక్షుకులవే యీఅస్థిపంజరాలని చెబుతున్నారు.

ఈ అస్థిపంజరాలు బయట పడగానే క్షేత్రవ్యవహారాల్ కార్యక్రమంఅమాయకీ వహిస్తున్న సూపరింటెండెంట్, అప్పుడు విజయవాడలో మకాం చేయున్న జగద్గురు శంకరాచార్యులవద్దకు వెళ్ళి అస్థిపంజరాల తరలింపును గూర్చి సంప్రతించారు. శ్రీ శంకరాచార్యులు యీ అస్థిపంజరాలను శాక వద్దని సలహాయిచ్చినట్టు తెలుస్తున్నది.

ఐ తే కృష్ణానదికి పరదలు వచ్చి యీ అస్థిపంజరాలు కొట్టుకు పోవడంతో అధ్యాత్మిక సమస్య పరిష్కారమై పోయినది.

రాష్ట్రపురాతత్వ శాఖ సలహా సంఘ సమావేశంలో నేడీ విషయం వెల్లడైనది.

న్యూయార్క్ ప్రతి

న్యూయార్క్, జూలై 7

నేటి ప్రారంభధర	80-10
నేటి ముగింపుధర	80-10

కామన్స్ సభలో విల్సన్ ప్రభుత్వానికి ఒకే రోజు ముమ్మారు ఓటమి

రాజీనామా చేసే ప్రసక్తి లేదని బ్రిటిష్ ప్రధాని స్పష్టీకరణ

లండన్, జూలై 7 (రాయిటర్)

నిన్న కామన్స్ సభలో ద్రవ్య వినియోగబిల్లుపై జరిగిన వోటింగ్‌లో ప్రభుత్వ పక్షాన్ని ప్రతిపక్షం మూడుసార్లు ఓడించింది.

హఠాత్తుగా కలిగిన ఈ ఓటమివల్ల బ్రిటిష్ ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం సంభవించినదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

గత రాత్రి ఇక్కడ కామన్స్‌సభలో ప్రభుత్వ పక్షాన ప్రవేశపెట్టిన ద్రవ్య వినియోగబిల్లులోని ఒక క్లాజుపై మొదటి సారి జరిగిన వోటింగ్‌లో బిల్లుకు కనుకూలంగా 166 వోట్లు. వ్యతిరేకంగా 180 వోట్లు లభించినవి.

వోట్ల లెక్కింపు పలితాలు ప్రకటించగానే లోక్‌సభలో ప్రతిపక్షమైన కన్సర్వేటివ్ పక్షంసభ్యులు హర్షధ్వానాలు చేస్తూ ప్రభుత్వపక్షం సభ్యులను ఉద్దేశించి 'తొలగిపొండి' తొలగిపొండి అని నినాదాలు చేశారు.

మరొక క్లాజుపై జరిగిన వోటింగ్‌లో కూడా 18 వోట్ల తేడాతో ప్రభుత్వం తిరిగి ఓడిపోయినది.

ఏప్రిల్ నెలలో ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ అంచనాలకు శాసన రూపం ఇవ్వడానికై ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై జరిగిన వోటింగ్‌లో ప్రభుత్వం ఓడిపోయినది.

630 మంది సభ్యులుగల కామన్స్ సభలో లేబర్ పార్టీ ప్రభుత్వానికి 4 వోట్ల మెజారిటీ మాత్రమే కలదు.

పారిశ్రామిక వివాదాలను గురించిన బిల్లుపై లార్డ్స్‌సభలో జూన్ 24 వ తేదీన జరిగిన వోటింగ్‌లో కూడా ప్రభుత్వం ఓడిపోయింది

జూన్ 8 వ తేదీన కామన్స్ సభలో ద్రవ్య వినియోగబిల్లుపై చర్చజరిగిన సందర్భంలోకూడా అధ్యక్షునివోటుతో మాత్రమే ప్రభుత్వపక్షం వోటమిని తప్పించుకోగలిగినది.

ఈ విధమైన కమిటీ వోటింగ్‌లో ప్రభుత్వానికి తక్కువ వోట్లు లభించినప్పుడు ప్రభుత్వం రాజీనామా చేయవలసిన అవసరం లేదని ప్రధాని విల్సన్ ప్రకటించారు.

ప్రభుత్వంఅధికస్థితి లేక ప్రభుత్వంపై విశ్వాసప్రకటనవంటి క్లిష్ట సమస్యలపై ఓడి పోలేదు. కాబట్టి ఈ ఓటమిని ప్రభుత్వం ఓటమిగా భావించవలసిన అవసరం లేదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నిన్న కామన్స్ సభలో వరసగా సంభవించిన ఓటములనుగురించి ప్రధాని నివాసంలో ప్రధాని విల్సన్, కౌన్సిల్ అధ్యక్షుడు హెర్బర్ట్ జేకెన్, చీఫ్ విప్ ఎడ్వర్డ్ పార్ట్, ఆర్థిక మంత్రి జేమ్స్ కలాగన్ చర్చలు జరిపారు.

ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా కన్సర్వేటివ్ సభ్యులు ప్రతిపాదించిన సవరణలను ద్రవ్యవినియోగ బిల్లులో పొందుపరచాలని సమావేశంలో నిర్ణయం జరిగినట్టు తెలుస్తున్నది. కన్సర్వేటివ్ సభ్యులు ఇలా సవరణలు ప్రతిపాదించడంతోనే ప్రభుత్వం మూడుసార్లు ఓటమిని అనుభవించవలసివచ్చింది.

నిన్నటి ఓటములు తీవ్రమైనవేనని కాని ప్రభుత్వం భావిస్తున్నట్టు ఇక్కడి రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

కనీసం విల్సన్ ప్రభుత్వం తిరిగివిశ్వాస ప్రకటనను కోరవలసిన అవసరం లేదని కూడా పై వర్గాలవారు భావిస్తున్నారు నిన్నటి ఓటమివల్ల మా లక్ష్యాలనుండి ఎంతమాత్రం దృష్టి మరల్చబోము అని ఒక మంత్రి అన్నారు.

ప్రధాని విల్సన్ పార్లమెంటునురద్దు చేసే సూచనలుగానీ కొత్త ఎన్నికలు జరిపించే అవసరంగాని లేదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ తొలి ప్రతిపాదనలలో మార్పు

వివరణకోరుతూ తెన్నేటిప్రకటన

హైదరాబాద్, జూలై 7 (పి టి.ఐ

"ఉక్కు, గనులశాఖ కేంద్ర మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, నిన్నటి రోజున జరిగిన ఒక ప్రెస్ ఇంటర్వ్యూలో, ఐదవ ఉక్కుఫ్యాక్టరీని విశాఖపట్టణంలో నెలకొల్పడానికి ప్రాధాన్యం ఇవ్వాలని సిఫార్సులు చేయబడిపోయని. బహుశ్య ఇది అంగీకరించబడవచ్చునని కొంత సూచన ప్రాయంగా తెలిపారు. ఇంతవరకు మంచిదే ఉక్కు కర్మాగారం 10 లక్షల టన్నులు ఉత్పత్తి ప్రమాణం కలిగి వుంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. కాని తొలి ప్రతిపాదన, సిఫార్సులు నిర్ణయించిన ఉత్పత్తి ప్రమాణానికంటె ఈ వివరణ రీ లక్షల టన్నులు తక్కువగావుంది. ఇంత స్వల్పంలో ఇలాంటి వ్యత్యాసం ఎలాకలిగిందో తెలుసుకోవాలని ప్రతి ఒక్కరు కాంక్షిస్తారు మైసూర్ ముఖ్యమంత్రి ప్రాథమిక సిఫారుసులను సవాల్ చేయనందుకు నేను సంతోషిస్తున్నాను" అని పేర్కొంటూ ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఇక్కడ ఒక పత్రికా ప్రకటన జారీ చేశారు.

పంజాబ్ కాంగ్రెస్ వర్గాల మధ్య రాజీ: శ్రీ నందా ప్రకటన

చండీగఢ్, జూలై 7 (పి.టి.ఐ)

పంజాబ్ కాంగ్రెస్ నాయకులలో మంత్రి వర్గ పక్షానికి, పి. సి. వర్గానికి మధ్య రాజీ కుదర్చడానికి గాను హోం మంత్రి శ్రీ నందా చేసినకృషి ఫలించింది. ఉభయ పక్షాలకు మధ్య రాజీ కుదిరింది.

శ్రీ నందా ఇక్కడ రెండు రోజుల పాటు ఉభయ పక్షాలకు చెందిన పెక్కుమంది నాయకులను పార్టీ నాయకులను కలుసుకుని చర్చలు జరిపారు,

నేడు పత్రికా గోష్ఠిలో శ్రీ నందా స్వయంగా రాజీ వార్తను ప్రకటించారు

మంత్రివర్గ పక్షానికి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి మధ్య పూర్తి సఖ్యత చేకూరినదని శ్రీ నందా అన్నారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి కాంగ్రెస్ సంస్థకు కూడా ఇది అత్యంత ధైర్యోత్సాహాలు ఇవ్వగలదని ఆయన అన్నారు

ముఖ్యమంత్రి రామ్‌కిషన్ తిరిగిపార్టీ విశ్వాస ప్రకటనను కోరవలసిన అవసరం లేదని శ్రీ నందా ప్రకటించారు.ముఖ్యమంత్రి పట్టి అధికసంఖ్యాకులతో అపారమైన సుహృద్భావం ఉన్నట్టు తనకువిదితమైనదని ఆయన అన్నారు.

నిధుల దుర్వినియోగం విషయమై ముఖ్యమంత్రిపై పి. సి. సి నాయకులు చేసిన ఆరోపణను ప్రస్తావించి శ్రీరామ్ కిషన్ అన్నింటికి లెక్కలు చూపించారని శ్రీ నందా తెలియ జేసారు

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్నఇక్కడ పి. సి. సి. లోని ఉభయ వర్గాల వారితోను సమాలోచనలు జరిపారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశంలో కూడా

(మిగతా 4వ పేజీలో)

కైరో సమీపాన విమానం కూలి 29 మంది దుర్మరణం

కైరో, జూన్ 7 (రాయిటర్)

ఇక్కడి అరబ్ రిపబ్లిక్‌కు చెందిన ఒక విమానం ఒకటి నేడు ఇక్కడి సమీపాన ఎడారిలో కూలిపోయిన పరిణామంగా 29 మంది మరణించారు. విమాన సిబ్బందితో సహా దాని లో 30 మంది ప్రయాణికులు రిప్పాలో నిర్మితమైన ఈ విమానం ఇక్కడ నుండి యెమెన్‌కు బయలు దేరిన కొద్దిసేపటికల్లా కూలి పోయింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు జరపడానికి కమిటీ నియామకమైనది.

పంచాంగం
గురువారం జూలై 8

స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ శుక్ల దశమి మధ్యాహ్నం గం॥ 1-12 నిం॥ వరకు తదుపరి ఏకాదశి స్వాతి ఉదయం గం॥ 8-16 నిం॥ వరకు. తదుపరి విశాఖ వర్జ్యం మధ్యాహ్నం గం॥ 2-17 నిం॥ నుండి గం॥ 4 00 వరకు.

ఉదయము వ్యాపారి ఆర్థిక సంబంధ విషయములకు సాహిత్య, కళారంగ సంబంధ విషయములకు, బహిరంగ సభలకు, పెళ్ళుపేరంటలకు అనుకూలము.

మధ్యాహ్నం సాయం సమయములు నూతన కార్యారంభములకు, ప్రయాణములకు, వ్యవసాయమునకు అధికారులతో సంప్రదించుటకు బంధు మిత్రులనుండి సహాయాపేక్షకు అనుకూలము.

వ్యాపారరంగం బాగుగానుము వెడి పర పెచ్చును. నూనెలు నూనెగింజలు సరియగు లాభములు గానుండును. ప్రతి జనవసరాల, స్టాకులు, షేర్లు ధర తగ్గును.

ఆంధ్రభూమి

గురువారం, 8 జూలై 65

ముఖ్యమంత్రి దృష్టికి కొన్ని సమస్యలు-(8)

పైశీర్షికతో ప్రారంభించిన పరంపరలో యిది కట్టకడపటిది

అందువల్ల "అసాహాదిత్యో బ్రహ్మ" అన్నట్లు తిరిగి మొట్టమొదటికివచ్చి కొంత క్రోడీకరణజరిపి తక్కిన జిజ్ఞాసను ముఖ్యమంత్రి సహృదయతకు వదలివేయడం సముచితం. ఇంతవరకూ వెలువడిన పరంపరలో కొంత శాఖా చంక్రమణం జరగడం అనివార్యం. స్థూలంగా చూస్తే ఒక్కటిగానే కనబడే సమస్య, సూక్ష్మంగా పరికిస్తే శాఖోపశాఖల ఉపసమస్యల సమూహం అని తెలుతుంది. ప్రతి సమస్యా అలాగే ఉన్నప్పుడు, శాఖా చంక్రమణాన్ని విపర్యయించడం అసంభవం.

భంగు జీవితపు మొత్తం ప్రేరణలే వక్రగతిలో పడినప్పుడు ఏసమస్య తీసుకున్నా దానికది ఒక పెద్ద పద్మవ్యూహంగా తయారైంది. యతీంద్రుల పూర్వాశ్రమ వివరాలనూ, నదుల అంకురస్థలాలనూ, తెలుసుకోవడానికి ప్రయత్నించకూడదంటారు పోలిక జాగు లేకపోయినా, సంఘాన్ని పీడిస్తున్న నేటి సమస్యలు సైతం అలాగే ఉన్నాయి. నేడు బజారులో దిక్కుమాలిన నాసిరకం బియ్యంతప్ప ఎందుకు దొరకడంలేదు? అని పరిశోధన ప్రారంభిస్తే చివరకు ప్రమాదకరమైన స్థలాలకు దారితీస్తాయి. పండే మంచి బియ్యం అంతా ఎక్కడికి పోతున్నట్టు? విషయజ్ఞులకు తెలుసు. కాని వివాయకుడి బొజ్జలో వేలుపెడితే తేలు కుడుతుందికనక ఎవరూ ఆ జోలికిపోరు. అలాగే కిరసనాయిలు కొరత. ఒక్క కొరతలేకాదు పదార్థాల కల్తీ, అర్థంలేని అధికధరలు, కాలిబొటనవేలునుండి శిరస్సువరకూ సమాజం మొత్తాన్ని ఆవహించిన అవినీతి—ఏ సమస్య తీసుకున్నా అలాగే ఉంది. రాజకీయాలే కల్తీ అయిపోయాయి కనక సమాజపు జీవధారలన్నీ కల్తీ అయాయి.

మొత్తం దేశమే అలా ఉంది. ఈ ప్రభావం నుండి మనరాష్ట్రం ఎలా తప్పించుకుంటుంది? ముఖ్యమంత్రి ఒక్కరూ ఏమిచేయగలరు?—అనే ప్రశ్న సహజంగా వస్తుంది

ఆ వాదన కొంతవరకూ నిజమైనా, అన్నింటికీ అదే పాకు చెప్పడం నిరాశావాదం అనిపించుతుంటుంది. మానసిక అలసత్వాన్ని నిర్లిప్తతను మాచిస్తుంది.

వాటి ప్రభావం నుండి, దృఢ పరిరంభణ నుండి ముఖ్యమంత్రి బైటపడి గట్టి సంకల్పంతో కార్యక్షేత్రంలోకి దిగితే సాధించగల్గేది చాలా ఉంది. తన నాయకత్వం దృష్ట్యా చూసినా, పార్టీ ప్రయోజనాలరీత్యా చూసినా, నైతికంగా రాష్ట్ర దుస్థితి రీత్యా చూసినా కొత్త కార్యక్రమం నేడు అత్యవసరం

తెగేవరకూ లాగకూడదనేది లోకానుభవం నిండుగా తొణికిసలాడే లోకోక్తి. ఈ ప్రకృతి సత్యాన్ని కాంగ్రెసు పాలకవర్గం పూర్తిగా నిరాకరిస్తున్నది. సామాన్యుడి ఓర్మి తెగేవరకూ లాగుతున్నారు పాలకులు; నేటి సమాజ జీవన పరిస్థితి ఎంతవరకూ వచ్చిందంటే సామాన్యుడికి నీతి నిజాయితీలపైన సాంఘిక న్యాయంపైన వర్గ వాణిజ్య వర్గాలపైన, ప్రభుత్వపు నిష్పాక్షిక వర్తనపైన—అన్నింటిపైనా నిశ్వాసం పోయింది. యంత్రవత్‌గా జీవిస్తున్నాడు. ద్వంద్వ వ్యక్తిత్వాన్ని అలవరచుకుంటున్నాడు.

అటువంటి వ్యక్తుల సమూహాన్ని సంఘం అనగలమా? పదవీ రాజకీయాలతో నిరంతరం సతమతమయే పాలకులు ప్రణాళికలనూ అభివృద్ధి పథకాలనూ తయారు చేస్తున్నారు ప్రజలతో ఆత్మీయత లేని అవినీతికరమైన ప్రభుత్వ యంత్రాంగం వాటినిఅమలు పరుస్తున్నది అన్ని విశ్వాసాలనూ పోగొట్టుకున్న ప్రజా సామాన్యం ఆకార్యక్రమంలో పాల్గొనలేకపోతున్నది అందువల్ల ఎన్ని అభివృద్ధి పథకాలు వేసినా ఫలితాలు దనికవర్గాలకే దక్కడంలో ఆశ్చర్యమేముంది? అలే ఏమాట కామాట చెప్పాలి. పాలకవర్గం ఆశ్చర్యంచెందడంలేదు. చూసీచూడనట్టు నిర్లిప్తంగా ఊరుకుంటున్నది.

భారీ ప్రాజెక్టులూ, ఉక్కు ఫ్యాక్టరీ నమూనాలూ చూపించి లాభంలేదు అభివృద్ధికి నిజమైన గీటురాయి, అన్నోదకాలు. అవి నానాటికీ కరువవుతున్నాయి జీవికకు కావలసిన ప్రాథమిక అవసరాలకు నానాటికీ కాటకం ఎక్కువై అనునిత్యం యాతన అనుభవించే సామాన్యుడు అవిశ్వాసం పెంచుకుంటూడా ఉత్సాహం తెచ్చుకుంటాడా? అభివృద్ధికి మరొక ముఖ్యమైన గీటురాయి సుపరిపాలన. అది దాదాపు హరించిపోయింది. పద్దెనిమిది సంవత్సరాల స్వాతంత్ర్యం తరవాత యిబాళ మన రాష్ట్రపాలనా యంత్రాంగం ప్రజలకు చేరువగా రావడానికి బదులు మరింత దూరమై, అవినీతిభరితమై ప్రజలను వేధిస్తున్నది.

ఇదీ పరిస్థితి. వీటన్నింటికీ తోడు మన రాష్ట్రానికి యింకొక ప్రత్యేక సమస్య ఉంది దేశరక్షణకు భంగకరంగా ప్రవర్తించే వర్గాలకు యిక్కడ అనుకూల వాతావరణం తక్కిన రాష్ట్రాలకంటె ఎక్కువగా ఉందనేది అతిశయోక్తి కాదు విషయజ్ఞులైన రాజకీయ పరిశీలకులందరికీ తెలిసిన విషయమే. భోగలాలసతకు భాగ్యనగరం పెట్టినది పేరు. పైకి కనబడని జారుడు మెట్లకు లోటు లేదు. అవి నానా రూపాలు ధరిస్తాయి. వాటిపట్ల పాలకవర్గం ప్రత్యేకమైన అప్రమత్తతతో వ్యవహరించవలసిఉంది.

వీటన్నింటి గురించీ ముఖ్యమంత్రి ఏమాలోచిస్తున్నారో గాని, అకుంఠిత దీక్షతో కార్యక్షేత్రంలోకి ఉరకవలసిన సమయమిది. సమస్యలు బృహత్తరమైనవి; సందేహం లేదు. ఇంకొకరకంగా చూస్తే ముఖ్యమంత్రికి దిమహాదవకాశం. త్వరలో మంత్రివర్గానికి చేర్పులూ శాఖల కేటాయింపులలో మార్పులూజరగనున్నాయి. ఏసూత్రాలననుసరించి ముఖ్యమంత్రి వ్యవహరిస్తారు? జిల్లాలూ రాలూ, ముఖ్యాలూ ఆవే ప్రాధాన్యం వహిస్తే సరే; అలాకాక, ఆ ఒత్తిడులకు ధైర్యంగా అధిగమించి, ఒక బృహత్తర కార్యక్రమ నిర్వహణకు కావలసిన సహచర బృందాన్ని ఏర్పరచుకుని విప్లవాత్మకమైన ప్రజాశాసన పద్ధతాన్ని అనుసరిస్తే నిస్తేజమైన రాష్ట్ర జీవితం మళ్ళీ చిగురిస్తుంది.

మంత్రివర్గం కఠోరమైన ఒకనియమావళిని ఏర్పరచుకుని అవలంబించి వృథా పర్యటనలకూ, ప్రారంభోత్సవాలకూ, విందులకూ వినోదాలకూ స్వస్తి చెప్పగల్గాలి. ఎమర్జెన్సీ అనేది ప్రజలకేగాని పాలకవర్గంవారికి కాదనే అభిప్రాయాన్ని తొలగించాలి విందులూ నృత్యగాన వినోదాలూ పాలకవర్గం తాము విడనాడకండా ప్రజలకు ఆహారం కొరత గురించీ కష్టించి త్యాగం చేయవలసిన ఆవశ్యకత గురించీ, శత్రుదేశాల ప్రమాదం గురించీ ప్రబోధించి లాభంలేదు జనరల్ ఎన్నికలకు యింకా పద్దెనిమిది మాసాల వ్యవధి ఉంది ఎన్నికలకు ఏర్పాట్లుచేసుకోవడానికి రెండుపద్ధతులున్నాయి. ఒకటి పాలకవర్గం ఎప్పుడూ అవలంబించే పొత్తందారి రాజకీయాల పద్ధతి. రెండు: సుపరిపాలనద్వారా ప్రజలను ఆదుకుని ఆకర్షించే పద్ధతి మొదటిది 1967 నాటికి అంతగా పనిచేయదు. అప్పటికి స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలవుతుంది ఒక సరికొత్త యువతరం రంగంలోకివస్తుంది. వాళ్ళ నిస్పృహ గురించి పాలకవర్గం ఆలోచించగల్గాలి

సుదీర్ఘమైన యీ సమీక్షను ముఖ్యమంత్రిసహృదయతతో స్వీకరిస్తారని ఆశిస్తున్నాము. చైతన్యవంతమైన జిజ్ఞాసను పాలకవర్గం ప్రేరేకత్తించడానికిప్రయత్నించడమొక్కటే యీ సమీక్షల ఉద్దేశం.

గిళ్ళాపూర్ పాఠశాలలో 5వ తరగతికి ప్రారంభోత్సవం

దేవరకొండ జూలై 7

గిళ్ళాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో క్రొంచెట్టాపారం లిడిట శ్రీ పైజీ మహమ్మద్ 5వ తరగతికి ప్రారంభోత్సవం జరపారు శ్రీ వి. నారాయణ రెడ్డి కృషిఫలితంగా పాఠశాలకై గ్రామప్రజలు భవనాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంలో శ్రీయుతులు వి. శ్రీరాములు, సయ్యద్ యాసిన్ వి. నారాయణ్ రెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు

వెంకటేశ్వరగ్రంథాలయ కార్యవర్గం ఎన్నికలు

నర్సాపూర్, జూలై 7

దొంతి శాఖాగ్రంథాలయానికి చెందిన నర్సాపూర్ గ్రామంలోనికమ్యూనిటీహాలులో ఇటీవల శ్రీ వెంకటేశ్వర గ్రంథాలయ సర్వసభ్య సమావేశం సర్పంచ్ శ్రీ సి శంకరయ్యగుప్త అధ్యక్షతనజరిగింది. ఈ సమావేశంలో స్థానికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు వీరు ఏకగ్రీవంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ సి వీరయ్యగుప్త, ఉపాధ్యక్షుడు: శ్రీ సి. జగదీశ్వర్ గుప్త, కార్యదర్శి: శ్రీ వి. హనుమంతరావు కోశాధికారి: శ్రీ ఎం. చంద్రయ్యగుప్త. సలహాసంఘంసభ్యులు శ్రీ వి. మాణయ్య, శ్రీ కె. బ్రహ్మశాం, శ్రీ వి. రాములు.

రాజకీయ పర్యావలోకనం

ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం చిన్నచూపు-(2)

మన రాష్ట్రం ప్రధానంగా వ్యాపారపాయిక ప్రాంతంగా ఉంది ఈ రంగంలోనైనా యితర రాష్ట్రాలకు మించిన అభివృద్ధి ద్యోతకం అవుతుందేమో చూడండి. 1950-51 నుండి 61-62 వరకు గడిచిన దశాబ్దంలోనూ వ్యవసాయం నుండి లభించిన ఆదాయం మన రాష్ట్రంలో 32 9 శాతం పెరిగితే దేశం మొత్తంమీద 35-0 శాతం పెరిగింది 55-56 నుండి 61-62 సం॥ వరకూ గడిచిన అయిదు సంవత్సరాల కాలంలో వ్యవసాయిక ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్‌లో 15 9 శాతం పెరిగితే దేశం మొత్తంమీద 19 8 శాతం పెరిగింది

ఒక ఎకరానుండి పంట

అదేవిధంగా రాష్ట్ర ఆదాయానికి-ఒక ఎకరా నుండి లభించే మొత్తం-లేదా ఒక ఎకరాలో జరిగే ఉత్పత్తి విలువ రాష్ట్రాల వారీగా యీ దిగువ సూచించబడింది. యీ విధంగా మన రాష్ట్రాని 8వ స్థానం.

కేరళ 445 44 రూ॥ అస్సాం 847.78 రూ॥ పశ్చిమ బెంగాల్ 818 21 రూ॥, జమ్ము-కాశ్మీర్ 282 87 రూ॥, ఒరిస్సా 180 80 రూ॥ ఉత్తరప్రదేశ్ 167 09 రూ॥, బీహార్ 161 58రూ॥, ఆంధ్రప్రదేశ్ 156 65రూ॥, పంజాబ్ 155 55 రూ॥

ఒక వర్కరు ఒక్కటికి ఒక ఎకరా నుండి పండించే ఫలసాయం విలువ (Net value of out put per worker) యీ దిగువ పేర్కొనబడింది

కేరళ 1159రూ॥, పంజాబ్ 861రూ॥, పశ్చిమ బెంగాల్ 824 రూ॥ అస్సాం 620 రూ॥ గుజరాత్ 578 రూ॥ మద్రాసు 580 రూ॥ ఒరిస్సా 498 రూ॥, ఉత్తరప్రదేశ్ 428 రూ॥, మైసూర్ 476 రూ॥, మహారాష్ట్ర 467 రూ॥ జమ్మూ-కాశ్మీర్ 318 రూ॥ ఆంధ్రప్రదేశ్ 366 రూ॥

నీటిపారుదల సౌకర్యాలు

యీవిధంగా చూస్తే మనరాష్ట్రానిది 12వ స్థానం నీటిపారుదల సౌకర్యాల విషయం చూద్దాం. దేశంలో ప్రభుత్వాలువల ద్వారా నీటిసౌకర్యంగల భూవిస్తీర్ణంలో 1956-57సం॥లెక్కలు అమలరించి 24 6 శాతం పంజాబ్‌లోను-21 7 శాతం ఉత్తర ప్రదేశ్‌లోనూ 10.8 శాతం మద్రాసీలోను ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 16 9 శాతం మాత్రం ఉంది దేశంలో బావులద్వారా జరిగే వ్యవసాయభూమి ఉత్తర ప్రదేశ్‌లో 38 4 శాతం ఉంటే, 16 2 శాతం పంజాబ్‌లోఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 4 9 శాతం ఉంది. యితర వనరుల ద్వారా నీటిసౌకర్యంగల భూవిస్తీర్ణం బీహార్‌లో 82 2 శాతం, ఉత్తర ప్రదేశ్‌లో 12 6 శాతంఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 3 9శాతం మాత్రం ఉంది

పరి పంట

వరిపండే భూవిస్తీర్ణం 61-62 లెక్కల ప్రకారం బీహార్‌లో 125 80ల॥ ఎకరాలలో, పశ్చిమబెంగాల్ 109 26 మధ్యప్రదేశ్ 103.68 ఉత్తరప్రదేశ్ 103 13 ఒరిస్సా 100 69 ఆంధ్రప్రదేశ్ 88 84 మద్రాసు 62.71

1950-51 సం॥నుండి 61-62 సం॥ వరకూ మధ్యఉన్న పది సంవత్సరాల కాలంలో వరిపంట ఆంధ్రప్రదేశ్‌లో 22 86 లక్షల టన్నులనుండి 44.44 ల॥ టన్నులవరకూ పెరిగింది. అదేకాలంలో మద్రాసు రాష్ట్రంలో 16 85 లక్షల నుండి 86 46 ల॥ టన్నుల కుపెరిగింది.

మధ్యప్రదేశ్‌లో 14 65 ల॥నుండి 34 41 ల॥టన్ వరకూ పంజాబ్‌లో 1 74 ల॥ నుండి 4 63 ల॥టన్ వరకూ పెరిగింది అంటే ఆంధ్రప్రదేశ్‌లో 94 శాతం పెరిగితే మద్రాసులో 125 శాతం, మధ్యప్రదేశ్‌లో 135 శాతం పంజాబ్‌లో 166 శాతం పెరుగుదలఉంది

ఒక ఎకరానుండి పండే వరిపంట దక్షిణాది రాష్ట్రాల్లో చూచుకుంటే 61-62 సం॥లో మద్రాసులో 1874 పౌనులు మైసూర్‌లో 1220 పౌనులు కేరళలో 1189 పౌనులు ఆంధ్రప్రదేశ్‌లో 1135 పౌనులు పండుతోంది.

50-51 సం॥ నుండి 61-62 సం॥ మధ్యకాలంలో ఎకరా ఒక్కంటికీ పండే పంటలో పెరుగుదల శాతం లెక్కలోకి తీసుకుంటే ఆంధ్రరాష్ట్రానిది 12వ స్థానం ఒక ఎకరానుండి పండే పంట విషయంలో ఆంధ్రరాష్ట్రం 6వ స్థానంలోనూ, అదేవిధంగా అవరాల పంట విషయంలో 18వ స్థానంలోనూ, వేరుసెనగవిషయంలో 8స్థానంలోనూ ఉంది! దేశం మొత్తంమీద

61-62 సం॥ ఆంధ్రరాష్ట్రంలో

	ఎకరా 18	1ఎ॥ పంట
	సరాసరిపంట	
	పౌనుల్లో	పౌనుల్లో
అపరాలు	433	200
వేరుసెనగ	662	592
ప్రత్తి	94	67
పొగాకు	741	701

పశుసంపద

దేశం మొత్తంమీద పాల ఉత్పత్తిలో 1956 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లో 27 4 శాతం, పంజాబ్‌లో 12.5 శాతం బీహార్‌లో 11.0 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 10.1 శాతం ఉత్పత్తి అవుతోంది

అదేవిధంగా 1956 సం॥లో దేశంలో ఉన్న మొత్తం పశురూపదలో 14 0 శాతం ఉత్తరప్రదేశ్‌లోనూ, 12 1శాతం బొంబాయిలోనూ, 11 2 శాతం మధ్యప్రదేశ్‌లోనూ 10 6 శాతం రాజస్థాన్‌లోనూ ఉంటే 9 6 శాతం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది

విద్యా సౌకర్యం

విద్యావిషయంగా చూచుకుంటే ఆంధ్రరాష్ట్రం చాలా వెనుకబడిఉందని చెప్పుకోవలసి ఉంటుంది యీ దిగువ రాష్ట్రాల్లో చదువరుల శాతం పొందుపరుచబడింది

కేరళ 46 8 మద్రాసు 31 4 గుజరాత్ 30 5 మహారాష్ట్ర 29 8 ప॥

భాట్టం శ్రీరామమూర్తి
ఎం. ఎల్. ఏ.

బెంగాల్ 29 8 అస్సాం 27 4మైసూర్ 25 4 పంజాబ్ 24 2 ఒరిస్సా 21.7 ఆంధ్రప్రదేశ్ 21 2

14-17 సం॥ మధ్య వయస్సుగల వారి విషయంలోనూ, 11-14 సం॥ మధ్యవయస్సుగల బాల బాలికలలో విద్యనభ్యసించే వారి విషయంలోనూ 1 శాతం తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ 12వ స్థానాన్ని, 6-11 సం॥ మధ్య వయస్సుగల వారి విషయంలో 9వ స్థానాన్ని ఆక్రమించింది.

సెంటల్ సెక్టరులో పరిశ్రమలు

పరిశీలనంచేసిన ఆంధ్రప్రదేశ్ వెనుకబడివున్నట్లు స్పష్టం అవుతోంది యీ పరిస్థితినుండి యితర రాష్ట్రాల స్థాయికి యీ ప్రదేశంరావాలంటే ముఖ్యంగా కేంద్రసెక్టరునుండి నిధులు పరిగా విరివిగా కేటాయించాలి. యీ పరిస్థితిలో 4వ ప్రణాళిక నిర్వహించిన పందర్భంగా ఒక ఉపసంఘంవారు సెంట్రల్ సెక్టరుతో యీ దిగువ సూచించిన పరిశ్రమలు యీ రాష్ట్రంలో నెలకొల్పవలసినదిగా సూచించారు.

	మొత్తం ఖర్చు కోట్లలో
1. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ	250
2. ఐరన్ స్పెంజ్ ప్లాంటు విశాఖలో	30
3. హైద్రాబాద్‌లో హిందూస్థాన్ మిషన్ టూల్స్ విస్తృతం చేసేందుకు	3
4 కొత్త గూడెంలో బొగ్గు గనులవద్ద ప్లాంటు (మొత్తం	3
5 కొత్తగు డెంవద్ద LTC ప్లాంటు	4
6 లలిత మ్యూనిషన్స్ కేబుల్ ఫ్యాక్టరీ హైద్రాబాద్ వద్ద)	10
7. పింగ్ కెణి కాలరీలు విస్తృతం చేసేందుకు	25
8 రైలే ఎలక్ట్రికల్-అండ్-సిగ్నలింగ్ ఈక్విప్ మెంటు ఫిఫాక్టరీ (హైద్రాబాద్ వద్ద)	3
కోట్లు	328

యివికాక 12 కోట్ల ఖర్చుతో విశాఖపట్టణం వద్ద మెరైన్, డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయవలసిందిగా చిరకాలంనాటి కోరిక ఉండనేఉంది. మొత్తం 340 కోట్ల ఖర్చుతో నెలకొల్పవలసిన లేదా అభివృద్ధి చేయవలసిన పరిశ్రమలలో విశాఖలో నెలకొల్పదగు ఉక్కు పరిశ్రమ ముఖ్యం 250 కోటు ఖర్చు కాగల యీ పరిశ్రమ యీ ప్రాంతంలో నిర్మించకపోతే నాలుగవ ప్రణాళికా కాలంలోకూడా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయం పరిహరించబడదన్నమాట. ఆంధ్ర ప్రాంతం అఖిల భారతంలో నడపటి స్థానంలోనే నిలిచి ఉండవలసి వస్తుందన్నమాట! యీ పరిస్థితిలోదని ఆశిద్దాం.

(బిపోయింది)

క్షుద్బాధా నివారణకు జనాభా అదుపుదల

సమితి ఆహార వ్యవసాయసంస్థ డైరెక్టర్ జనరల్ సేన్ సూచన

జెనీవా, జూలై 6 రాయిటర్

ప్రపంచంనుండి పోషకాహారలేమిని, క్షుద్బాధనుతొలగించి పరిస్థితిని మెరుగుపరచడానికి జనాభా పెరుగుదలను అదుపులో నుంచడానికి చర్యలు తీసుకోవాలని నిన్నటిరోజున ఐక్యరాజ్యసమితి జనాభా ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. ఆర్. సేన్ ఇక్కడ వక్కాణించారు.

సమితి ఆర్థిక సాంఘిక మండలి 39వ సమావేశంలో డాక్టర్ సేన్ ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు.

"వర్ధమాన దేశాలలో ప్రస్తుతం జనాభా పెరుగుదల, పురోభివృద్ధికి అవరోధంగా వుండనేవిషయం స్పష్టమౌతూంది. జనాభా పెరుగుదలను తగ్గించడంవల్ల ఆహార భాగ్యాల పరపరా పరిస్థితి అభివృద్ధిచెంది జాతీయాదాయం పెరుగుతుంది

వర్ధమాన దేశాలకు సంబంధించినంత వరకు గడచిన ఏడు సంవత్సరాలు గడ్డుకాలమని డాక్టర్ సేన్ చెప్పారు. "ఏడు సంవత్సరాలకుపూర్వం మాత్రమే ప్రపంచంలో తలసరి ఆహారోత్పత్తి గణనీయమైన అభివృద్ధిని పొందింది

జనాభా సత్వరాభివృద్ధి తెందుతున్న దూర ప్రాచ్య దేశాలలోను, లాటిన అమెరికాలోను, తలసరి పరగటు ఉత్పత్తి యుద్ధకాలానికి పూర్వం జరిగిన ఉత్పత్తికంటె చాలా క్షీణించిందని డాక్టర్ సేన్ వక్కాణించారు.

సహాయంద్వారా ఆహారం అప్పించుకోవాలను కోవడం శాశ్వత పరిష్కార మార్గం కాదని డాక్టర్ సేన్ హెచ్చరించారు.

"వర్ధమాన దేశాలలో సత్వరాభివృద్ధి చెందుతున్న కోట్లాదిప్రజానీకానికి చాలినంత ఆహారాన్ని ఆ దేశాలు మాత్రమే ఉత్పత్తిచేయడంఒక్కటే దీనికి తుదివరిపరిష్కార మార్గం."

ఉత్పత్తిని అధికతరం చేయడానికి ఆహారధరలను వ్యవసాయోత్పత్తులను స్థిరీకరించడం అవసరమని ఆయన చెప్పారు. వర్ధమానదేశాలు ఈ సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్యలో రైతులకు ఉత్పత్తులను అధికం చేయడం పట్ల శ్రద్ధలేకపోవడం ఒకటి. రైతులకు వ్యవసాయ ఋణసౌకర్యాలు చాలినంతగా లేకపోవడం, కౌలుదారి విధానంలోని లోపాలుఈపరిస్థితికి కారణాలని కూడా ఆయన పేర్కొన్నారు.

న్యాయ సలహా విషయంలో అబ్దుల్లా విజ్ఞప్తి త్రోసివేత

ఉదకమండలం జూలై 7 (యు ఎన్.ఐ)

తమ నిర్బంధం విషయమైన న్యూఢిల్లీ, బొంబాయి నగరాల నుండి న్యాయవాదులతో సంప్రదించే సమయంలో ఏమవగ్గ ప్రభుత్వాధికారులెవరిని పుంచవద్దని షేక్ అబ్దుల్లా అయిన అనుచరుడు మీర్జా అఫ్జల్ బేగ్ చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం త్రోసిపుచ్చినట్లు తెలుస్తున్నది. వీరికి న్యాయ సలహాలు ఇవ్వడానికి జరిగే సమావేశంలో పాల్గొనే నలుగురు న్యాయవాదులలో షేక్ అబ్దుల్లా అల్లుడుకూడ వున్నాడు.

గత మే 8వ తేదీ నుండి ఇక్కడ నిర్బంధంలో వున్న షేక్ అబ్దుల్లా ఆయన అనుచరుడు మీర్జా అఫ్జల్ బేగ్ నేడు ఉదయం ప్రభుత్వ ఉద్యానవనాలకు వెళ్లి ఒక అరగంటసేపు అక్కడ గడిపారు.

బీహార్ శాసనసభలో నూతన ప్రతిపక్షం ఏర్పాటు

పాట్నా, జూలై 7 (యు యన్.ఐ)

బిహార్ శాసనసభలో పూర్వం రామ్‌గఢ్ రాజా నాయకత్వాన ఉన్న స్వతంత్ర పార్టీ సభ్యులు, నూతన పార్టీని ఏర్పాటు చేయడం సంభవమని తెలుస్తున్నది.

కాంగ్రెసులో ప్రవేశం కొరకు ఈ సభ్యులు పెట్టుకున్న దరఖాస్తులపై కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఇంతవరకు తుదినిర్ణయం తీసుకోలేదు.

రామగఢ్ రాజా తప్ప మిగతా సభ్యులలో ఎవరయినా కాంగ్రెసులోకి ప్రవేశించడానికి ఎవరు ఆసేపణ ఉండదని బిహార్ ముఖ్యమంత్రి కె బి సహాయ్ కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌కు తెలియ జేశారు.

జనవాణి

నిజామాబాద్ గర్ల్స్ హైస్కూలు దుస్థితి

అయ్యా!

"పేరుగొప్ప ఊరుదిబ్బ" అన్నట్లు నిజామాబాద్ చూడటానికి ఒకలక్ష జనాభాకలిగిన పట్టణమేకాని ఇచ్చట ఉన్నది ఒకగర్ల్స్ హైస్కూలు మాత్రమే అదికూడ ఒక కనుపులశాలగా ఉన్నది క్రొత్తవారు స్కూలుచూడ్డానికి ఒకవేళ చూడనట్టయితే అది ఒకస్కూలు అని గుర్తుపట్టడముకూడ కష్టమే ఇకపోతే విద్యాబోధన విధానము మరీ దారుణంగాఉన్నది స్కూళ్ళో పాఠాలు సరిగా చెప్పరని నోట్సు వగైరాలు సరిగా పెట్టివ్వరని పరీక్షలవరకు ఊగిసే కూర్చుండి పరీక్షల సమీపించిన తరువాత మాత్రము పాఠాలు తొందరగా ముగించడానికి ప్రయత్నించుతారని విద్యార్థుల పోషకులకందరికీ విదితమే ఈ కారణాలవల్ల కొందరు తమ ఆడపిల్లలను మగపిల్లల బళ్ళలోనికి పంపడముకూడ జరుగుచున్నది కాని ఇన్ని లోపాలుఉన్నను అధికారులు ఎందుకని శ్రద్ధతీసికొనడములేదో అర్థము కావడములేదు.

ఉట్టికెగరలేనమ్మ స్వర్గాని కెగిరిట్లు హైస్కూలుస్థితిని కాపాడవలసినదిగా ప్రయత్నించకుండా ఒక పుమెన్స్ కాలేజీని స్థాపించి నడిపించటానికి తీవ్రముగా కృషి చేయుట చాల ఆశ్చర్యకరమైన విషయము నిజామాబాద్‌లో మహిళా కళాశాల ఉండకూడదని నాఅభిప్రాయము కాదు. కాని స్థలా భావమువల్ల అధికారులు విద్య పద్దతిలో గర్ల్స్ హైస్కూలును నడపడముకంటే [illegible] స్థలములను తీసుకొని చక్కని భవనమును కట్టించి సమర్థులైన [illegible] నియమించి పరియైన పద్ధతిలో విద్యాబోధన చేయడానికి ప్రయత్నించడము మంచిదని భావిస్తున్నాను.

ఇప్పటికైనను అధికారులు తగినంత శ్రద్ధతీసుకొని ఈ హైస్కూలును జాగురపరచడానికి ప్రయత్నించెదరని ఆశిస్తున్నాను మరియు ఆడపిల్లల తల్లిదండ్రులు కూడ ఈ విషయమునుగురించి సమిష్టిగా అధికారులపై వత్తిడి తీసుకొని రావలెనని కోరుచున్నాను.

నిజామాబాద్ ఇట్లు
అంకిపల్లి యేగొండ

* * *

చెల్లాపురం ప్రాంతంలో కిరసనాయిల్ కొరత

అయ్యా!

చెల్లాపురం ప్రాంతంలో గత కొద్దిరోజులనుండి కిరసనాయిల్ చిన్న కిరాణా దుకాణాలలో లోతిగా దొరకడం లేదు. ప్రజలు సీసాలు పట్టుకొని వీధుల వెంట తిరిగినా ప్రయోజనం కలగటం లేదు. ఎక్కడో ఒకచోట కిరసనాయిల్ ఉన్నప్పటికి ప్రస్తుత అవసరాన్ని వినియోగించుకొని అధిక ధరలకు అమ్ముతున్నారు. కిరసనాయిల్ సీసా ఖరీదు 8 రూపాయలు అయినప్పటికి [illegible] ప్రస్తుతం 20 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రజలు కిరసనాయిల్ దొరకక పడరాని ఇబ్బందులు పడుతూ ఎవరితో మొరపెట్టుకోవలసిందీ తెలియని అయోమయస్థితిలో ఉన్నారు.

విద్యుచ్ఛక్తి కొరతవల్లనూ, లేని ఇళ్ళలో నివశించేవారు, గుడిసెలలో కాపురం వుండే వారు దీపాలకు కిరసనాయిల్ దొరకక పెక్కు బాధలుపడుతున్నారు. కొన్ని సమయాలలో వారు చీకటి ఇండ్లలోనే కాలం గడపవలసివస్తూంది

దేశంలో ప్రతి మానవునికి జీవితావసరములు కొరత యేర్పడుతున్నాయి. ధాన్యం, పప్పుదినుసులు, నూనెలు ధారాళంగా దొరకటం లేదు. పీటికి తోడుగా కల్తివ్యాపారం, అక్రమ తూకాలు సామాన్యమానవుని జీవితాన్ని దుఃఖమయంగా చేస్తున్నాయి. సామాన్య ప్రజల జీవిత భారాన్ని తగ్గించడానికి అధికారులు వెంటనే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చెల్లాపురం, పి. లాజరస్
సదాచార సమితి కార్యదర్శి

* * *

హయాత్‌నగర్‌కు ఆర్.టి.సి. బస్సులు

అయ్యా!

గత రెండు నెలలనుండి కాచిగూడ డిపోనుండి నూతనముగా ప్రవేశపెట్టిన రెండుసర్వీస్, ఈ నెలనుండి మరొక ట్రిప్ ను అదనంగా అమలుపరచటం మా గ్రామస్థులకు ఎక్కువ ప్రయోజనకరంగా వుంది. అయితే వాటికి నిర్ణయించిన టైమ్ మాత్రం సమంజసముగా లేదని తోస్తున్నది ఏటక్కరి ప్రయోజనాలవస్తాయో ఉంచుకొని బస్సుల సమయాలు నిర్ణయించడం జరుగుతుంది. ఉదయపు బస్సుసౌకర్యము హైదరాబాదులో చదివే విద్యార్థులకు ఆఫీసులో పనిచేసేవారికి సంతృప్తికరంగాలేదు విద్యార్థులు కాలేజీలు హైస్కూళ్ళు ఉదయం 7వ గంటలకు ప్రారంభమౌతాయి ఉదయపు బస్సు హైదరాబాదుకు 10-30 గంటలకు చేరుతుంది. కాబట్టి ఇది అసౌకర్యముగా

గుడ్స్ రైలుతో ట్రక్కు డీకొనగా ముగ్గురి మృతి

పాట్నా, జూలై 7 (పి.టి.ఐ)

తెహ్రాఖాద్ వద్ద పాసింజర్ గుడ్స్ రైలుతో ట్రక్కు డీకొన్న ఫలితంగా ముగ్గురు మరణించారు. ఇద్దరు గాయపడ్డారు. లెవెల్ క్రాసింగ్ వద్ద మూసి ఉన్న గేటును తోసుకుపోయి గుడ్స్ రైలును ట్రక్కు డీకొన్నది.

పిల్లవాడు తప్పిపోయాడు

రంగయ్య అనే బాలుడు, వయస్సు 4 సంలు, ఎత్తు 3 అడుగులు. లావుగా ఉన్నాడు. తెల్లటి చారల బుషర్టు, నీలం రంగు నిక్కరు వేసుకున్నాడు. తలకు పల్లెటారముగలదు. గత ఆదివారము (4-7-1965) రోజున సైదాబాద్ కుర్మగూడలోని (ఇం నెం. 17-2-861) బంధువుల ఇంటినుండి తిప్పుట్లు కొనుటకై వీధిలోనికి వెళ్ళి దారితప్పినాడు ఈ పిల్లవాడు ఎవరికైనా దొరికితే దయచేసి కుమ్మరి జాలీరాజు ఇం నెం. 18-5-627 కుమార్ వాడి. కుస్తుయిడ్ పుర చిరునామాకు తీసుకురాగలరు.

(R-3353)

పోయినవి

జి హెచ్.ఎస్ సి. పి యు.సి., సర్టిఫికేట్లు నిజామాబాదులో జూన్ 29 నాడు పోయినవి. ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియచేసినచో బహుమతి ఇచ్చుకొనగలరు.

విశాల రాజలింగం శర్మ
బ్రాహ్మణవీధి
కామారెడ్డి, (తా).

(R-3354)

ప్రకటన

భార్యాది ఔషధము.

దగ్గు, ఆయాసము, క్షయ, రక్తపిత్తము, తమకశ్వాస, కోరింత దగ్గు, కఫము మొదలగు వ్యాధులు నివారింపగల అద్భుతమైన ఔషధము. ఇది శాస్త్రీయముగా తయారు చేయబడినది. 40రోజుల మందు రు. 10/-మాత్రమే వయసువారు దిగువ అడ్రసుకు వ్రాసి తెప్పించుకొన వచ్చును

మామిడాల గౌరయ్య
ఆయుర్వేద నిలయం,
ఇం నెం 7-2-59
కరీంనగర్ జిల్లా. ఆం. ప్ర

(R-3357)

నోటీసు

ఉత్కోయపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఓగూర్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అనే సంస్థలను పరిమితమైన బాధ్యతలు గల కంపెనీలుగా ఈ పేర్ల చివర "లిమిటెడ్" అన్న మాటలు కాని "ప్రైవేట్ లిమిటెడ్" అన్నమాటలు కాని లేకుండా రిజిస్టర్ చేయటానికి లైసెన్సుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1956 సంవత్సరపు కంపెనీల చట్టంలోని 25వ సెక్షన్ క్రింద దరఖాస్తును దాఖలు చేసినట్లు ఇందు మూలముగా అందరకు తెలియ జేయడమైనది.

2 ఈ కంపెనీల ప్రధాన లక్ష్యాలు యీ క్రింది విధంగా ఉన్నాయి. గ్రామ పరిశ్రమలకు ప్రత్యేక ప్రాధన్యతను యిస్తూ సర్వోదయ సిద్ధాంతాన్ని వ్యాప్తి చేయటం.

2. ఎ. తలపెట్టబడిన కంపెనీ మెమొరాండ ముపాయిదా ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ముపాయిదాను ఉత్కోయపల్లె, కడప జిల్లాలో, కడప పోస్టు ఓగూర్ గ్రామం. ఓగూర్ పోస్టు: సిద్దవటం జిల్లాలో, కడప జిల్లాల వద్ద చూడవచ్చును.

3. ఈ దరఖాస్తులను వ్యతిరేకించే వ్యక్తులు, సంస్థలు కంపెనీలు లేక కార్పొరేషన్లు తమ అభ్యంతరాలను ఈ నోటీసు ప్రచురణ జరిగిన 30రోజులలోగా డిప్యూటీ కార్యదర్శి, పరిశ్రమల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైద్రాబాద్, అం. ప్ర. అన్న చిరునామాకు, లిఖిత పూర్వకంగా తెలియ జేయవచ్చును.

తేదీ: 1965 జూలై 7వ రోజు.

దరఖాస్తుదారుల పేర్లు:
పి. వెంకటరెడ్డి
సి. వెంకటరెడ్డి

(R-3356)

హైద్రాబాద్ ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్సు లిమిటెడ్

వారికి

దిగువవారు కావలెను

I దిగువ యంత్రములకు ఆపరేటర్లు:
1. మిల్లింగ్
2. షాపింగ్
3. ప్లానింగ్
4. హారిజాంటల్ మరియు వర్టికల్ బోరింగ్
5. గేర్ హోబ్బింగ్
6. స్లాటింగ్ మరియు
7. లేత్ యంత్రములు

II. 1. టూల్ మరియు కట్టర్ గ్రైండర్లు
2. గ్యాస్ కటింగ్ అనుభవం కల్గిన అర్క్ వెల్డర్లు
3. కమ్మరి పనివారు

పూర్తి వివరములతో వెంటనే దిగువ వారికి దరఖాస్తు చేయండి.

డెవలప్‌మెంట్ మేనేజర్,
హైద్రాబాద్ ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రోడక్ట్సు లిమిటెడ్,
పవర్‌నగర్, హైద్రాబాద్-18

వాణిజ్యభూమి

నగర స్టాక్ మార్కెట్లు

డి.బి.ఆర్. మిల్స్ పేర్ల ధర స్వల్పంగా దిగుడల

హైదరాబాదు, జూలై 7

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం పరిమితంగా జరిగి లెక్కస్టయిల్స్‌లో కేరాలు నేడు కూడా తగ్గుదాయిలోనే సాగాయి. నేటి వ్యాపారం లో డి.బి.ఆర్ మిల్స్ షేరు ధర 1-50 తగ్గింది.

(మునింపుధరలు జూలై 7)

అర్డినరీ షేరుల జాబితా:-

లెక్స్ స్టయిల్స్:- ఆజమ్ జాహి 49-00; డి. బి. ఆర్. 72-50; ఎం ఎస్. కె. 1-50; సిర్ సిల్క్ 6-81; ఉప్మాన్ పాహి 54-00; నూర్యలక్ష్మి 10-00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100; లెక్స్ స్టయిల్స్ పెన్‌గన్ 75-00. తెలంగాణా 10-00.

ఇంజనీరింగ్స్ ఆల్విన్స్ 11-31; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంత భాగం చెల్లించినది. 7-50; మోటెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రాఫౌండ్రి 7-50

కెమికల్స్:- కెమికల్ ఫార్మ్యూటికల్ 15-00 కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-60 బయోకెమికల్స్ అండ్ సింథెటిక్స్ 4-62. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12.

మిశ్రమజాబితా:- పింగరేణి కాంటిరిస్ 9-75; వజీర్ సుల్తాన్ టొబాకో 82-50; తుంగభద్ర ఇండస్ట్రీస్ 10-00 హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ 5-75 అల్ట్రాటెక్ సిమెంట్ 36-00. పోటరీస్ 12-00. వన్నమ్ సిమెంట్స్ 100-00 ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ 100-00. ఆటోఫిన్ లిమిటెడ్ 47-00 సిర్పూర్ పేపర్ 11-12 నిజామ్ షుగర్ 58-40

గవర్నమెంటు సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 97-25. 4 1/2 శాతం. (1974) 97-75 4 1/4 శాతం (2970) 97-00, (1972) 92-00, 4 శాతం (1967) 97-00, (1968) 97-00 (1969) 96-50. (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాంత (1976) 94-00.

డిబెంచర్లు:-

తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్ షాటాలజాబితా:-

నిజామ్ షుగర్ 5 శాతం 18-75 నిజామ్ షుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 82-76. సిర్ సిల్క్ 6 శాతం 126-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75 వన్నమ్ సిమెంట్స్ 9 3 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9 5 శాతం 100-00; నూర్యలక్ష్మి షాటర్ 9.5 శాతం 10-00 పెన్‌గన్ లెక్స్ స్టయిల్స్ 9.5 శాతం 100-00; ఆంధ్రా ఫౌండ్రి 9.3 శాతం 75-00, తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00.

రైలేలు:-

ఎస్.ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

సూనెగింజల మార్కెట్

బొంబాయి, జూలై 7

నేడు బొంబాయి సూనెగింజల రెడీ మార్కెట్‌లో ధరలు పెరుగుదల చూపాలు.

వేరుసెనగ రెడి 64-75. వేరుసెనగ సూనె రెడి 27-50 అవిసెలు రెడి 57-0 పర్తిగింజలు (సెప్టెంబరు) 55-50

హైదరాబాద్ జూలై 7

రెడి ధరలు :-

ఆముదాలు 87-00. ఆముదం 18-00, వేరుసెనగ 118-00 వేరుసెనగ సూనె 26-50. వేరుసెనగకేకు 81-00

ప్రతి మార్కెట్

బొంబాయి, జూలై 7

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో ధరలు కొంచెం నిలకడగా ఉన్నాయి మొత్తంమీద 60 బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ. సి. సి. మొగలాయి జిల్లా (ఆగస్టు) ముగింపుధర 782-00.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, జూలై 7

ముగింపు ధరలు

స్టీల్స్:- టాటా అర్డినరీ 151-50 ఇండియన్ ఐరన్ 25-55.

లెక్స్ స్టయిల్స్:- సెంచరీ మిల్స్ 523-00 స్టాండర్డుమిల్స్ 418.00 కోహినూర్స్ 286.00 స్వదేశీ 222-00 బొంబాయి డైయింగ్ 55-50 ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 1-58, టాటా మిల్స్ 41.50, సెంట్రల్ ఇండియా 78.00. ఇండియా యునైటెడ్ అర్డినరీ 14-75.

మిశ్రమజాబితా:- టాటాలో కో 280-00 నేషనల్ రేయాన్స్ 894.00 ఇండియన్ డైస్టఫ్ 192-50, గ్వాలియర్ రేయాన్స్ 89.12 ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 198-00 టాటా కెమికల్ 18-92 వోల్టాస్ 208.00 సిండియాస్ 14-20, అసోసియేటెడ్ సిమెంట్స్ 147-00. బొంబాయి బర్మా 47-80 హిందుస్తాన్ మోటార్స్ 16-86

నగదుజాబితా:- సింథెటిక్స్ అండ్ కెమికల్స్ 62 00 పాక్ ఇండియా పిసిలోజ్ 107-50. బరోడా రేయాన్స్ 72 00 కలర్ కెమికల్ 270-00

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా జూలై 7

క్లియర్డ్ సెక్యూరిటీలు:- విర్లా జనవరి 26-51: డన్‌లప్ రబ్బర్ 24-56 హిందుస్తాన్ మోటార్స్ 16-41 ఇండియన్ అల్యూమినియమ్ 29-62; టాటా టాటన్ 7-31; ఇండియన్ టూవర్ 2-90 ఇండియన్ ఐరన్ 25-58; ఒరిస్సా సిమెంట్ 9.00; రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 3-66; లెక్స్ స్టయిల్ మెషినరి 23-45

బాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:- 3శాతం (1988) 54-00 (1966-68) 97-65 (1970-75) 87-50; 4 1/4 శాతం (1972) 98-85; (1978) 58-90; 4 3/4 శాతం ఒరిస్సా (1976) 98-20 4 3/4 శాతం ఉత్తర ప్రదేశ్ (1976) 98-85; 4 1/2 శాతంఒరిస్సా (1974) 92-50;

బ్యాంకులు:- యునైటెడ్ (10-00) 7-84 రైట్స్:- దెహ్రాడూన్ హోటల్స్ 9-16.

టాటన్స్:- న్యూ విక్టోరియా 0-75.

జనవరి నెల:- టాటాలో నియన్ 110-00 లారెన్స్ 96-00; న్యూసెంట్రల్ 7-94

మైనింగ్స్:- బిప్రోస్టోన్ లైమ్ 12-87 మెటల్ కార్పొరేషన్ 5-00

సిమెంట్స్:- చాల్మియా (భారత) 12-06.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ ఫైబర్స్ 15-56; ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 23-12 కపోరియా 6-50.

ఎలెక్ట్రికల్స్:- జబ్బల్‌పూర్ 10-00

ఇంజనీరింగ్స్:- భారత బాల్ బేరింగ్ 8-44; చాల్మియా ఐరన్ 9-87; జయ్ 13-87; కుమర్ ధూలి 4-78; రేమాన్ 3-87.

ఇన్సూరెన్స్:- కంబార్డ్ ఆఫ్ ఇండియా 9-25; రుపీ తెవరల్ 12-25.

మిశ్రమ జాబితా:- అసోసియేటెడ్ బ్యాటరీ 23 31; భారత్ విరి 4-90; డాక్టర్ పాల్ లోహ్‌మన్ 6-56; గుడ్ ఇయర్ 16-75; హిందుస్తాన్ అల్యూమినియమ్ 18-50; హిందుసాన్ విల్కింగ్టన్ గ్లాస్ 10-31; మార్టిన్ బర్న్ 24-06; మెటల్ బాక్స్ 26-00; నేషనల్ టూబాకో 12-03; నేషనల్ రబ్బర్ 9-31; పెరల్ ఇన్వెస్ట్‌మెంట్ 8-00; ఫిలిప్స్ కార్బన్ 10-81; పిలిప్స్ ఇండియా 25-50; యూనివర్సల్ ఎలక్ట్రిక్ 7-25; విన్‌డోగ్లాస్ 4-00; యూనియన్ కార్బైడ్ 26-75;

రియల్ ప్రాపర్టీస్:- మిడ్నాపూర్ జమీందారి 40 25.

షిప్పింగ్:- ఇండియా స్టీమ్ షిప్ 5-85.

సుగర్స్:- శ్రీ కృష్ణా గ్యానీ 7-56

టీ:- ఆర్కట్టిపూర్ 9-25; ఆస్ట్ ఇండియా 10-94; లాక్ టూ లా 14-25

ప్రిఫరెన్స్ షాటాల జాబితా:-

టాటన్స్:- స్వదేశీ. 60-00

జనవరి నెల:- హుగ్లి 11-87.

సుగర్స్:- శ్యాంరూ 75-00.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల మూకట

బుధవారం, 7-7-1965

తెల్ల జొన్నలు	69-00	72-00
చట్టి జొన్నలు		
పచ్చ జొన్నలు	62-00	64-00
సమపు	85-00	122-00

వెటర్నరీ డాక్టర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిన అవశ్యకత

మంత్రి శ్రీ బలరామిరెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 7

రాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉన్న వెటర్నరీ పట్టభద్రులకు సాధ్యమైనంత తరలో ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు ఇక్కడ సూచించారు.

పశుపోషణ, కోళ్ల పెంపకంవంటి వృత్తులను వెటర్నరీ పట్టభద్రులు చేపట్టేటట్లు ప్రోత్సహించాలని మంత్రి అన్నారు

పశుసంవేమశాఖ అధికారుల శాఖగవ మహోపన్యాసం ప్రారంభించిన సందర్భంలో శ్రీ బలరామిరెడ్డి పై విధంగా అన్నారు. పశుపోషణ వృత్తిని చేపట్టదలచుకున్న వ్యక్తులకు రెండు వేల రూపాయలవరకు రుణాలు ఇవ్వవచ్చునని అయన అన్నారు.

వెటర్నరీ పట్టభద్రులు చాలామంది నిరుద్యోగులుగా ఉండడం సిన పరిస్థితి దృష్ట్యా వెటర్నరీ కోర్సుకు చేర్చుకునే విద్యార్థులసంఖ్యను 144 నుండి 96 నకు తగ్గించవలసిందిగా రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి తాను సూచించినట్టు శ్రీ బలరామిరెడ్డి వెల్లడించారు. యూనివర్సిటీవారు ఇందుకు సమ్మతించినట్టు కూడా అయన తెలియజేసారు

సమగ్ర పాలనరహిత పథకానికి సంబంధించిన హైదరాబాద్ విభాగం మూడునెలలు నెలల్లో ప్రారంభం కాగలదని శ్రీ బలరామిరెడ్డి ప్రకటించారు. ఈ విభాగానికిగాను 30 వేల లిటర్ల పాలు అవసరమని. ఈ మేరకు పాలనరహిత పథకం విజయవంతం కాగలదని మంత్రి వివరించారు.

పశుసంవేమశాఖ డైరెక్టర్ శ్రీ ప్రభాకరరావు మంత్రికి స్వాగతం చెప్పారు కోళ్ల పెంపకం మొదలైన పథకాలకుగాను 140లక్షలరూపాయలు అవసరమని శ్రీ ప్రభాకరరావు తమ ప్రసంగంలో అన్నారు.

డిప్యూటి డైరెక్టర్ శ్రీ బి. ఎ. మిరాజి వందన సమర్పణ చేసారు.

మూడురోజులు జరగనున్న ఈ సమావేశానికి నూరుమంది అధికారులు హాజరవుతున్నారు.

టెలిగ్రాఫ్ వ్యవహారాల కమిటి సిఫార్సుల అమలులో జాప్యం

నిబ్బంది సంఘసమావేశం విశాఖపట్టణం జూలై 7 (పి.టి.ఐ)

టెలిగ్రాఫ్ వ్యవహారాల దర్యాప్తు సంఘ సిఫార్సులను అమలు పరచడంలో జాప్యంచేయడం పట్ల అఖిలభారత టెలిగ్రాఫ్ విభాగం మూడవ తరగతి ఉద్యోగుల సంఘం విచారం ప్రకటించింది

ఈ సంఘ వార్షిక మహాసభ గత సోమవారంనాడు ఇక్కడ జరిగింది.

కందులు	83-00	87-00
ఎర్రకందులు	74-00	75-00
పెసలు	85-00	91-00
మినుములు	60-00	65-00
శనగలు	116-00	118-00
ఉలవలు	58-00	61-00
వెల్లుల్లి	36-00	48-00
మిర్చి	180-00	200-00
చింతపండు	150-00	200-00
ఉల్లిగడ్డ	12-00	17-00
గోధుమలు	112-00	120-00
ఎర్రగోధుమలు	90-00	95-00
మక్కగోధుమలు	102-00	104-00
కుసుమలు	72-00	75-00
నువ్వులు	140-00	189-00
యిలాతివలుకు	110-00	112-00
పెసిపప్పు,	140-00	142-00
ఆముదాలు	72-00	82-00
ప్రత్తిగింజలు	51-00	54-00
పెద్దకందిపప్పు	117-00	120-00
చిన్నకందిపప్పు	100-00	104-00
మినప పప్పు	88-00	89-00
పెసరపప్పు	115-00	119-00
సెనగపప్పు	128-00	138-00
పరిసెనగపప్పు	112-00	113-00
ధనియాలు	150-00	170-00
యిలాతిశాయ	95-00	100-00
సూనె(10కిలోలు)	26-50	—

బొంబాయి మార్కెటు

బుధవారం, 7-7-65

వెండి రెడి	291-00
వుడీస	95-00
పొదరపం	4900
కర్పూరం	29-00
రాగి	950-00
సీసం	480-00
తగరం	298-00
తుత్తునాగం	298-00
కొబ్బరి సూనె	45-50
మిరియాలు	320-50
లవంగాలు	356-00

సూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	63-00
నిజాం	63-25
కోరమాండల్ రెడి	64-50
అవిసె పెద్దవి	56-25
అవిసె చిన్నవి	53-00
ఆముదాలు పెద్దవి	64-50
ఆముదాలు (మదాస్)	43-02
వేరుసెనగ సూనె	26-30
అవిసె సూనె	22-60
ఆముదము (మొదటి)	
ఆముదము (రెండు)	—

స్థాయిసంఘాల సమావేశాలను పరిషత్తుల అధ్యక్షులే నిర్వహించడం అవసరం

కర్నూలు జిల్లా పంచాయతీరాజ్ సమ్మేళనంలో శ్రీ విజయ భాస్కరరెడ్డి సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, జూలై 7

గిద్దలూరులో నిన్న సాయంత్రం జిల్లా రాజకీయ మహాసభలకు గాను ప్రత్యేకంగా నిర్మించబడిన విద్యానగర్‌లో "కర్నూలు జిల్లా పంచాయతీ సమ్మేళనం" జరిగింది ఈ సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు. పార్లమెంటులోని కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు డాక్టర్ బెజవాడగోపాలరెడ్డి ఈ సమ్మేళనాన్ని ప్రారంభించారు

ఈ సమ్మేళనం దిగ్విజయంగా జరగాలని కోరుతూ కేంద్ర మంత్రులు శ్రీ యుతులు టి. టి. కృష్ణమాచారి దామోదరం సంజీవయ్య, యస్ కె డే ఉపమంత్రి డి యస్. రాజు, ఆంధ్రప్రదేశ్ మంత్రులు యస్. రామచంద్రారెడ్డి ఎ.సి సుబ్బారెడ్డి. ఎ బలరామిరెడ్డి ప్రభృతులు సందేశాలు పంపారు.

ఈ సమ్మేళనానికి విచ్చేసిన ప్రతినిధులకు, తదితర అతిథులకు స్వాగతం చెపుతూ కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి ఇలా అన్నారు:

"ప్రజాతంత్ర సామ్యవాద సమాజాన్ని నిర్మించడానికి ప్రణాళికలుపోపాలు. భారతీయులందరి అన్న, వస్త్ర నివేశనావసరాలు దృష్టిలో ఉంచుకొని ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు ప్రప్రథమంగా 1951లో పంచవర్ష ప్రణాళిక ప్రారంభింపబడింది. భారతదేశానికి పట్టుగొమ్మలగు పల్లె సీమలలో నివసించు కోట్లాది ప్రజల భవితవ్యాన్ని తీర్చిదిద్ది వారిదారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని పటాపంచలు చేసే ఉద్దేశ్యంతో మన జాతిపిత పూజ్య బాపూజీ జయంతి సందర్భంగా 1952 సం॥ అక్టోబరు 2వ సమాజ వికాస కేంద్రాలు ఏర్పాటయినవి. ఈ కార్య భారాన్ని వహించడం కేవలం అల్ప సంఖ్యాకులగు ప్రభుత్వోద్యోగులకు సాధ్యం కాదని. అనతి కాలంలోనే ఆశించిన ఫలితాలు సాధించాలంటే అనంతమగు ప్రజావాహిని కూడా ఈ భారాన్ని వహించాలనే అభిప్రాయాన్ని శ్రీ బల్వంతరాయ్ మెహతా కమిటీ వ్యక్తం చేసిన కారణంగా పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు అయింది.

అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారల అండదండలతో కర్నూలు జిల్లా పరిషత్తు, అనేక చిక్కుసమస్యల నెదుర్కొంటూ కూడా ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీరాజ్ ఉద్యమంలో తల మానికంగా గణనకెక్కి ఎన్నో విజయాలు సాధించింది.

"ప్రప్రథమంగా పంటలను తెగుళ్ళ బారి నుండి రక్షించేందుకు పిమా నాలద్వారా మందు చల్లించింది మన జిల్లా పరిషత్తు ఇది ఆదర్శవంతంగా ఆఫీసు ఆవరణలో ద్రాక్ష తోటలను పెంచి ప్రజలలో ద్రాక్ష తోటల పెంపకంపై ఆసక్తి రేకెత్తించింది. నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు కనీసం 200 జనాభాగల ప్రతి గ్రామంలోను ఒక ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. ఉన్నత పాఠశాలల సంఖ్య 50 నుండి అనతి కాలంలోనే 125కు పెంచింది పాఠశాలలకు భవనాలు, రహదారి, మంచినీటి సౌకర్యాలు సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామానికి సర్వసేలా ప్రయత్నించింది. కోగడ జిల్లాలో జామ పరిస్థితి నీర్వడి పడే తడవుగా వెనుక ముందులు చూడకుండా 145 వేల ఖర్చుతో జామ నివారణ చర్యలను జరిపించి ప్రభుత్వ ప్రశంసలందుకున్నది జిల్లా పరిషత్తు.

జిల్లాలో జరగవలసిన కృషిని శ్రీ విజయభాస్కరరెడ్డి వివరించారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక ప్రణాళికను తయారు చేయుటకు భూమి సారమును సర్వే నెంబరువారగా పరిశీలించి అనువైన పైరులు వృద్ధి చేసేందుకు తగు సాంకేతిక సహాయం కోరినంతనే అభ్యర్థి శాఖాలు జిల్లాలోని ప్రతి ప్రాంతంలోను విస్తృతంగా బావులు త్రవ్వించడం జరగాలి. ఈ కార్యక్రమానికి పలయుడ్రిల్లింగు పరికరాలు పంచాయతీ సమితులకు అందజేయాలి. కేవలం మంచినీటి సమస్యనేగాక వ్యవసాయానికి అవసరమయ్యే నీటిసమస్యను గూడా తీర్చేందుకు రెండువందలఎకరముల ఆయకట్టుగల కొత్త చెరువుల నిర్మాణానికి జిల్లా పరిషత్తుకు అధికారాలు ఏర్పడాలి. పండ్ల తోటలు, కోళ్ళు గొర్రెల పెంపకం మున్నగు పరిశ్రమలను వృద్ధి చేసేందుకు రైతులకు అప్పులు అభించేలా ప్రభుత్వం చట్టాలను సవరించాలి.

క్రిమికీటక నివారణకు అవసరమయ్యే కార్యక్రమాలను ప్రభుత్వమే జరిపించి ఫల నష్టంగాకుండా రైతులకు రక్షణ కల్పించాలి. ప్రభుత్వం పరిశీలనలోఉన్న వ్యవసాయ పంటలకు భీమాచేయువిధంగా వెంటనే ఆచరణలోకి రావాలి

నేటి విద్యావిధానాన్ని గూర్చి శ్రీ రెడ్డి గ్రామాల ఆర్థిక స్వోన్నతకు పెంచేందుకు ఉపయుక్తంగా దాన్ని తీర్చిదిద్దాలని, రాష్ట్రంలో అమలుజరిగే అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా విద్యా పద్ధతి మార్చుకోవడం ఎంతో అవసరమవ్వాలి. మనం రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నది కాన తక్షణం జిల్లాలోని ఖనిజ సంపదను ఉపయోగించుకొనాలి. 15కోట్ల వ్యయంతో తగిన పరిశ్రమలను రూపొందించుకునేందుకు ప్రజలు ఇప్పటినుండి కృషి ప్రారంభించాలని అన్నారు.

అనంతరం పరిశ్రమలకు విద్యుచ్ఛక్తికి గల అవసరాన్ని గురించి ముచ్చటిస్తూ. విద్యుచ్ఛక్తిని విస్తృతంగా అభివృద్ధి చేసే శైలం ప్రాజెక్టును ప్రభుత్వం ఎట్లయినా సత్వరంగా పూర్తి చేయాలని దానివల్ల రాయలసీమలోని నీటిముంపునకు గురయ్యే వందికొట్లూరు. అత్తకూరు పంచాయతీసమితిలోని గ్రామీణులకుతగు పునరావాసాలు కల్పించవలసిన అవసరాన్ని స్మరించి పరిశీలించవలసినదిగా అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజా బాహుళ్యం అవసరాలను అనతి కాలంలో సమకూర్చగలందులకు పర్వర్డ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ నాయకత్వానికి ప్రోత్సాహమివ్వడం ముఖ్యోద్దేశ్యమని అంటూ శ్రీ భాస్కరరెడ్డి జిల్లా పరిషత్తు స్థాయి సంఘాలకు పరిషత్తు అధ్యక్షులే అధ్యక్షత వహించడం సముచితం అన్నారు.

నల్లగొండ జిల్లాలో కిరసనాయిల్ కొరత

నల్లగొండ జూలై 7

నల్లగొండ జిల్లాలో, లోగడ కిరసనాయిల్ ధర టిన్ 1॥రు 7-30లు ఉండగా ఇప్పుడు అమాంతంగా రు 12-50లు రు. 13-50లు వరకు పెరిగింది జిల్లాలో యిప్పటివరకు వర్షాలు లేక చెరువుల్లో నీరులేనందున, ప్రజలు మాగాడి భూముల పొగుకై, ఆయిల్ ఇంజన్లు ఉపయోగిస్తున్నారు. వీటికై ఆయిల్ లేనికారణంగా కిరసనాయిల్ ఉపయోగిస్తున్నారు.

ఈ విధంగా కిరసనాయిల్ వాడకం ఎక్కువవుటవల్ల కిరసనాయిల్ ధర చాలా పెరిగిపోయింది. ఇది కూడా సకాలములో దొరకనందున, ప్రజలు చాలా బాధకు లోనవుతున్నారు.

అందువలన కిరసనాయిల్ కొరత విషయంలో తగు విధంగా చర్య తీసుకోవాలని, ప్రభుత్వమువారిని, జిల్లా కమ్యూనిస్టు కమిటి కోరింది.

హోమియోపతి వైద్యంలో పరిశోధనకు సంస్థ

న్యూఢిల్లీ, జూలై 7 (యు. ఎన్. ఐ

హోమియోపతి వైద్యంలో పరిశోధన జరిపే నిమిత్తం త్వరలోనే ఢిల్లీలో ఒక కేంద్రసంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్టు ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ పి. యస్. నవ్కార్ నేడు ఇక్కడ తెలిపారు.

రాష్ట్రపతి నిలయం వార్తలు

రాష్ట్రపతినిలయం, బొల్లారం జూలై 7 (పి టి. ఐ)

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌ను శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీయుతులు పి. ఎస్ రావు, పి. శ్రీరామశాస్త్రి పి. కృష్ణమూర్తి ఎస్. విశ్వనాథశాస్త్రి. పి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి డాక్టర్ ఆర్ విశ్వేశ్వరరావు మధ్యాహ్నం రాష్ట్రపతి నిలయంలో కలుసుకొన్నారు.

పాయంత్రం రాష్ట్రపతి ఐ ఎ. ఎఫ్. అన్వత్రిని ఏ. సి. సి. సెంటర్ (ఆంధ్ర) అధికారుల మెస్‌ను సందర్శించారు.

విదేశీమారకం.....

సిండికేటు బ్యాంకు తన 204 బ్రాంచీలతోను పవంచమంతటా వున్న అపూర్వ సంబంధాలతోను విదేశీమారక వ్యాపారంలో మీ అవసరాలన్నిటినీ నిర్వహించగలదు.అనగా

*సంప్రదింపులు బిల్లులు చెక్కుల వసూళ్లు

*లెటర్స్ ఆఫ్ క్రెడిట్‌ను ఇవ్వడం-విదేశాలకు డబ్బు పంపడం

*ఎగుమతి దిగుమతి వ్యాపారం మారకం కంట్రోలు మొదలైన వాటిలో సలహాలు

మీ వ్యవహారాలన్నీ అనుభవజ్ఞులమైన మాకు వదిలే విశ్వవ్యాప్తమైన బ్యాంకింగునకు

సిండికేటు బ్యాంకు లిమిటెడ్

రిజిస్టర్ కార్యాలయం: మణిపాల్

మొత్తం ధన సంపత్తి: రు. 70 కోట్లు పైన

బ్రాంచీలు: 204

ఇంటికి ఎంచిన వస్తువు



ఊరోజులలో ఆడవాళ్లు కుట్టడమే కాకుండా వాళ్ల యిళ్లలో అన్నిటికన్నా ఒక న్యూయింగ్ మిషీను కొని వుండాలని వున్నది. ఆడవాళ్లకి కుట్టడం అంటే యిష్టం ఉషాకి దన్యవాదాలు. కొన్ని రోజులు ముందు అన్ని రకాలలో న్యూయింగ్ మిషీన్లు కుట్టడంకోసం వంతోసం యింకా ఎక్కువ అయిపోయింది. ఉషా న్యూయింగ్ మిషీను మీ యింట్లో ఒకటి కొని ఇంటి అందమును ఎక్కువ చేయండి.

అమెరికా యుద్ధవిస్తరణకు పూనుకున్నదని ఢిల్లీలోని హనోయ్ రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 7

టాన్కిన్ పట్టణంపై గత వారం అమెరికా జరిపిన వైమానిక దాడి యుద్ధ విస్తరణ విధానాన్నే సూచిస్తున్నదని అమెరికా అత్యంత ప్రమాదకరమైన పరిణామాలకు దారితీసే దుస్సాహసపూరితమైన విధానాన్ని అనుసరిస్తున్నదని ఉత్తరవియత్నామ్ కౌన్సిల్ జనరల్ వాగుయెన్ హోవా నిన్న ఇక్కడ ఒకపత్రికా విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ఉత్తరవియత్నామ్‌పై అమెరికా తన దురాక్రమణ చర్యలకు వెంటనే స్వస్తి చెప్పడం మర్యాదగా ఉండగలదని ఆయన హెచ్చరించారు

వే షరతులు చర్చలు జరుపడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రెసిడెంట్ జాన్సన్ చేస్తున్న మిథ్యా ప్రచారం కేవలం మోసపుటెత్తుగడలని కూడా ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్ ప్రజలను తమ స్వవిషయాలు తామే పరిష్కారం చేసుకోనివ్వాలని, వియత్నామ్‌పై 1954 సంవత్సరం జెనీవా ఒప్పందాన్ని కచ్చితంగా అమలుపరచాలని ఆయన అన్నారు.

జూలై 2వ నామిరిప్‌పై జరిగిన వైమానిక దాడిలో ఒకవ్యక్తి మరణించాడు. 60మంది గాయపడ్డారు. 1965 జూలై 4 వరకు మొత్తం 863 అమెరికాయిమానాలను కూల్చివేసినట్టుహోవా ప్రకటించారు.

అమెరికా దురాక్రమణను ప్రతిఘటించగల శక్తి ఉత్తర వియత్నామ్‌కు ఉందని, అవసరమైతే ఇతర సోషలిస్టు దేశాలుకూడా సహాయం అందగలవని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్‌లో మూడింట రెండు వంతులు విముక్తి సంఘటన ఆక్రమణలో ఉందని ఆయన అన్నారు.

మరి వెయ్యి మంది అమెరికా సైనికుల తరలింపు

సైగాన్: వియత్నాంలో గెరిల్లాలను అణచివేయడానికి మరి వెయ్యి మంది సైనికులను తరలించారు.

డానాంగ్: 8వేల మంది అమెరికా పౌరాధార సైనికులు దక్షిణ వైపు సముద్రతీరంలో దిగినట్టు అమెరికాప్రతినిధి ఒకరు తెలిపారు. డానాంగ్ ప్రాంతంలో ఇదివరకే 9500 మంది పౌరాధార సైనికులున్నారు.

ఇప్పటికి మొత్తం 26,000 మంది అమెరికా పౌరాధార సైనికులు వియత్నామ్ చేరుకున్నారన్నమాట.

వాషింగ్టన్:- ఉత్తరవియత్నామ్‌లో రెండు విమాన విధ్వంసక కేంద్రాల నిర్మాణం పూర్తి అయినట్టు అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది ఈ కేంద్రాలు హనోయ్, హైఫాంగ్ ప్రాంతంలో ఉన్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. ఆ కేంద్రాలలో క్షిపణులు అమర్చినదీ లేనిదీ తెలియదని ఆయన అన్నారు.

సోవియట్ యూనియన్ భారీఎత్తున ఉత్తరవియత్నామ్‌కు సైన్యాలను తరలిస్తున్నట్టు కూడా తెలిసిందని ఆయన అన్నారు.

టోక్యో:-

ఆస్ట్రేలియా సైనికదళ మొదటి సైగాన్‌కు 40 మైళ్ళ దూరంలో

ప్రధానితో రాజకీయాలు మాట్లాడవద్దని ఆచార్యాభావేకు సలహా

వార్ధా, జూలై 6 (పి.టి.ఐ)

అఖిలభారత హిందూ ప్రజా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.జి. తట్టే పాలన్ ఆశ్రమానికి వెళ్ళి ఆచార్య వినోబాభావేతో నేడొక లేఖను పఠించారు.

ప్రధాని లాల్‌బహదూర్‌తో రేపు జరుపబోయే చర్చలలో రాజకీయ సమస్యలను గూర్చి ప్రస్తావించవద్దని ఆచార్య భావేను తాను కోరినట్టు శ్రీ తట్టే విలేఖరులకు చెప్పారు. ఆచార్య భావే రాజకీయ సమస్యలపై చేసే ప్రకటనలు ఎప్పుడూ హిందువులకు, భారతదేశానికి హాని కలిగిస్తూనే ఉన్నాయని శ్రీ తట్టే అన్నారు.

ఆచార్య భావే ఇందుకు అంగీకరించి పక్షంలో నిరాహారదీక్ష వహించగలనని ఆయన అన్నారు.

కమ్యూన్ల పరిశీలనకై పెకింగ్‌కు పాక్ ప్రతినిధి వర్గ పయనం

రావల్పిండి జూలై 6 యు.ఎస్.ఐ

చైనాలోని కమ్యూన్లను గురించి తెలుసుకొనడానికి గాను ముగ్గురుసభ్యులతో కూడిన ఒక ప్రతినిధివర్గం నిన్న పెకింగ్‌కు బైలుదేరి వెళ్లారు.

చైనీస్ కమ్యూన్ల అనుభవాలను పాకిస్తాన్‌లోని పంచాయతీలు ఉపయోగించుకోవడానికి గాని ఇలా ప్రతినిధి వర్గాన్ని పంపారని తెలుస్తున్నది.

ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి నాగపూర్ రాక

నాగపూర్, జూలై 7 (పి.టి.ఐ)

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడకు హైదరాబాదు నుండివచ్చారు. వీరివెంట శ్రీమతి లలితాశాస్త్రి, కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ఉన్నారు.

పాలెగావ్ విమానాశ్రయంలో, శ్రీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి, వి. పి. నాయక్, రాష్ట్రకార్మికమంత్రి శ్రీ యస్ యమ్. టపికే, ఎయిర్ వైస్ మార్షల్, ఓ. పి. మెహ్రా, నాగపూర్ మేయరు శ్రీ బాబులాల్ టక్కమోరే, పోలీసు కమిషనర్, శ్రీ యమ్. జి. ముగిసే, తదితరప్రముఖులు స్వాగతమిచ్చారు.

తరువాత ప్రధానిశాస్త్రికి సిటి పోలీసు సైనికవందనము సమర్పించింది

తరువాత రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తోలసి శ్రీ శాస్త్రి కారులో రాజ్‌భవన్ వెళ్ళారు. దారి పొడుగునా ప్రధానిశాస్త్రికి అఖండంగా స్వాగతం లభించింది.

ప్రధాని ఇక్కడున్న సమయంలో పౌరులకు వెళ్ళి శ్రీ వినోబాభావేను కలుసుకుంటారు.

హైదరాబాద్‌లో వీడ్కోలు

హైదరాబాద్, జూలై 7 (పి టి ఐ)

ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడిక్కడి నుండి భారత విమాన దళానికి చెందిన ఒక విమానంలో నాగపూర్‌కు వెళ్ళారు. వారు నాగపూర్‌లో ఒక రోజు ఉన్న తరువాత ఢిల్లీ వెడతారు.

వీరివెంట శ్రీమతి లలితా శాస్త్రి కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ ఉన్నారు.

ప్రధాన మంత్రి నాగపూర్‌కు 45 మైళ్ళ దూరానగల పేవార్ వెళ్ళి శ్రీ వినోబాభావేను కలుసుకుంటారు.

సాయంత్రం నాగపూర్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్ళై, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి, ఇతరమంత్రులు మేయర్ శ్యామ్‌రావు బిసి, ముకరంజా ప్రధానమంత్రికి మాలలూ పూలమాలలు వేసి వీడ్కోలు ఇచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో రాక

మాస్కో, జూలై 7 (రాయిటర్)

కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడకు వచ్చారు. ఇక్కడనుంచి శ్రీమతి ఇందిరాగాంధి మంగోలియా వెళతారు

ఇక్కడ శ్రీమతి ఇందిరాగాంధి సోవియెట్ సాంస్కృతిక శాఖామంత్రి శ్రీమతి యాకతెరినా ఫర్ట్సేవాకు అతిథిగా యుండగలరు. ఆమె ఈ రోజు సైబీరియా వెడుతారు.

ఆమె శుక్రవారం కలా మంగోలియా వెళ్ళవలసి యుంటుంది. ఆదివారం పీపుల్స్ రిపబ్లిక్ దేశానికి ఆమె అక్కడే ఉంటారు

మంగోలియా ముఖ్యపట్టణమైన ఉలాన్ బెటర్ వెళ్ళేముందు ఆమె సోవియట్ సైబీరియాలోని ఇర్కుట్‌స్క్ లైకల్ సరస్సు, బ్రాట్‌స్క్ జల విద్యుచ్ఛక్తికేంద్రమును సందర్శిస్తారు.

సోవియెట్ విదేశాంగ ఉపమంత్రి నికోలై రిఖర్ యులిన్ అమెరికా విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు. వీరు ప్రస్తుత సాంస్కృతిశాఖామంత్రికి భర్త.

జకార్తా గెరిల్లాలకు సారవాక్‌లో కమ్యూనిస్టుల సహాయం

కచింగ్ సారవాక్ జూలై 6(రాయిటర్)

కచింగ్-సెరియారోడ్ ప్రాంతంలోని వెయ్యికుటుంబాలలో కమ్యూనిస్టుపాలు భూతి పరులను ఆశ్రయ చేయడానికి చర్యలు గైకొంటున్నట్టు ఉపప్రధాని అబ్దుల్ రజాక్ నేడు ప్రకటించారు ఈ ప్రాంతం సమీపంలో ఇటీవలే ఇండోనీసియా గెరిల్లాలు దాడి జరిపారు. గెరిల్లాలకు స్థానిక కమ్యూనిస్టులతోడ్పడ్డారని, సానుభూతి పరులను ఆ ప్రాంతం నుండి తొలగించాడానికి చర్యలు గైకొంటున్నారని ఉప ప్రధాని తెలియజేసారు.

రాజమండ్రిలో రైల్వే ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

రాజమండ్రి, జూలై 6 పి టి ఐ)

విజయవాడ డివిజన్, డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. ఆర్. చోప్రా నేడిక్కడ రైల్వే ప్రాంతీయ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

యాభై వేలరూపాయలవ్యయంతో ఈ కార్యాలయాన్ని నిర్మించారు ఇంత వరకు విజయవాడకార్యాలయం అధీనంలోనున్న రాజమండ్రి-భద్రాచలం రోడ్ల మధ్య రైళ్ళ రాకపోకలు ఇకముందు ఈకార్యాలయంఅధీనంలో ఉండగలవు

పాకిస్తాన్ నుండి కాందిశీకుల రాక

న్యూఢిల్లీ, జూలై 7 (పిటిఐ)

పాకిస్తాన్ నుండి ప్రతిరోజూ, 600 మొదలు 700 మంది రాకాశాందిశీకులు ఇప్పటికి, పశ్చిమబెంగాల్ వస్తున్నారని, రాష్ట్ర పునరావాసశాఖ మంత్రి కుమారి, అభామాల చెప్పారు

క్రొత్తగా వచ్చేవారిలో, చాలా మంది వలస పక్షాలు ఉన్నవని ఏ కొద్ది మందికో లేవని మంత్రి చెప్పారు.

ఆయుర్వేద రిజిస్ట్రేషన్ పరీక్షా ఫలితాలు

The following is the provisional list of successful candidates for the Ayurvedic Registration (Oral and Written) Examination held by the Board of Indian Medicine (Telangana) in June:

ORAL EXAMINATION

420 27 36 37 45 56 64 66 67 83
86 91 95 96 99 500 01 08 15 16
19 31 32 33 46 47 48 56 66 67 69
76 605 17 25 30 39 41 42 48 57
64 65 68 71 72 74 79 80 81 89
90 92 707 09 14 15 17 23 26 27 32
34 35 60 65 66 72 81 83 98 801
12 13 14 22 27 37 38 43 49 59
60 67 71 72 74 75 78 79.

WRITTEN AND ORAL EXAMINATIONS

143 55 57 83 85.

Results Of Animal Husbandry Department Test

The candidates whose Register numbers are mentioned below are provisionally declared to have passed the Animal Husbandry Department test conducted by A.P. Public Service Commission in May:

Reg. Nos.: 6 8 9 11 12 13 14 15
16 18 20 22 23 24 25 27 207 10
14 15 17 19 21 23 25 28 30 35
36 352 53 54 55 56 57 58 59 62
63 64 65 457 58 63 64 65 66 68
69 72 74 75-A 80 81 666 67 68
71 71-A 72 73 75 75-A 79 80 82
83 87 88 957 58 59 62 63 64 65
66 69 70 71 74 75 76 77 78 79
81 83 87 89 90 91 93 95 96 97
99 1000 01 05 1107 09 1436 37 38
39 40 46 47 48 50 53 54 1603 08
85 88 90 91 93 1849 50 51 55 69
1948 49 50 51 54 55 87 2029 30
31 33 35 36 37 93 94 95 96 98
2100 03 2280 82 83-A 85 86 87
2459 60 62 63 64 65 2560 62 63
66 67 68 69 70 71 73 75 76 2733
37 38 44 45 48 49 50 51 55 56 59
61 64.

నగరంలో నేడు

సాయంత్రం 6-30 లకు రవీంద్ర భారతిలో జరిగే సభలో రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ భారతీయ విద్యా భవన్ ఆంధ్రప్రదేశ్ కేంద్రమునకు ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రాచీన సంస్కృతి లోపించడం దేశ సమైక్యతకు హానికరం

నగర సభలో మున్షీ హెచ్చరిక

హైదరాబాద్ జూలై 7 పి టి ఐ

వల్లభాయ్ పటేల్ సాధించిన దేశ సమైక్యతే భారతదేశ చరిత్రలో ప్రధానమైన ఘట్టం ఒకరక్తపు బిందువుకూడా చిందకుండా ఆయన ఆధునిక భారత దేశాన్ని రూపొందించారని శ్రీ కె.ఎం. మున్షీ నేడిక్కడ అన్నారు.

శ్రీ మున్షీకి శ్రీమతి లీలావతి మున్షీకి అనేకస్థానికసంస్థలు వేడుకవన్నాన పత్రాలు సమర్పించాయి

ఇప్పటితరం వారికి భారతదేశచరిత్ర సంస్కృతి సంప్రదాయాలు బొత్తిగా తెలియవని వారిని అలా పెంచుతున్నారని శ్రీ మున్షీ అన్నారు.

"మనందరినీ ఐకమత్యంగా ఉంచిన ఆశక్తి అంతర్ధానమై పోతున్నది మన మనుగడకువెన్నెముకవంటి సంస్కృతి క్షీణించి పోతున్నది" అని శ్రీ మున్షీ అన్నారు దేశభావలన్నిటికీ మాతృభాషయైన సంస్కృతాన్ని అలక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు.

సమావేశానికి స్వీకర్ శ్రీ బి. వి. మల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

వ్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కూడా ప్రసంగించారు.

సింహళ ఉన్నతాధికారి ఇంటి నుండి రహస్య పత్రాల స్వాధీనం

కొలంబో జూలై 7 (పి టి ఐ)

సింహళ పౌరవత్య సమన్వయ, భారత్-సింహళ దేశాలకు సంబంధించిన ముఖ్యమైన రహస్యపత్రాలను సింహళ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ కార్యదర్శి ఇంటిలో పోలీసులు నిన్న స్వాధీనపరచుకున్నారు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శ్రీమతి సిరిమావో భండారనాయకే ఉభయులూ సంతకాలు చేసిన ఒప్పందాలకు సంబంధించిన పత్రాలే అవి అని తెలియవచ్చింది.

ఆ అధికారి ఇల్లు నిన్న సోదా చేయగా ఇతర రహస్య పత్రాలు కూడా పట్టుబడ్డాయి.

స్టాన్లీ జయవీర అనే ఈ సహాయ కార్యదర్శి భారత-సింహళ వ్యవహారాలను చూస్తూ ఉండేవారు సింహళంలోని భారత జాతీయుల పౌరవత్వ సమస్యపై శ్రీ శాస్త్రి సిరిమావో గత అక్టోబరులో ఢిల్లీలో జరిపిన చర్చలలో సింహళ ప్రతినిధివర్గ సభ్యుడుగా ఆయన కూడా పాల్గొన్నారు.

మొదలియార్ కమిటీ సిఫార్సుల ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 7 (పి. టి. ఐ)

దేశంలో ఎగుమతులను ప్రోత్సహించడానికై వివిధదశలలో సంస్థల నిర్వహణా పద్ధతులపై మొదలియార్ కమిటీ సిఫార్సులను కేంద్రప్రభుత్వం ఆమోదించినది.

డాక్టర్ మొదలియార్ నాయకత్వాన ఆరుగురు సభ్యులతో కేంద్రం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఎగుమతి వ్యాపారంలో మూడు రకాల సంస్థలను కమిటీ సిఫార్సుచేసినది మొదటి స్థాయిలో రిజిస్టర్డ్ ఎగుమతి దార్ల సంస్థలు, రెండవ దశలో ఎగుమతి సంస్థలు, మూడవదశలో ఎగుమతి దార్ల మండలాలు పనిచేయాలని కమిటీ సిఫార్సుచేసినది.

వివిధ సాయిలలోను ఎగుమతిదార్ల సంస్థలను ప్రోత్సహించడానికి అనుసరించవలసిన విధానంపై కూడా కమిటీ సిఫార్సులు చేసినది.

సమర్థవంతంగా పనిచేయగలమార్కెటింగ్ సంస్థలను ప్రోత్సహించడం ఎగుమతి వ్యాపారంలో నిపుణులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం అవాంఛనీయమైన పోటీలను తొలగించడం, వ్యాపార ప్రమాణాలు దిగజారిపోకుండా చూడటంవంటి అనేక విషయాలపై కమిటీ సిఫార్సులు చేసినది.

గవర్నర్లు రాయబారులు మొదలగు హోదాలకు హరిజనుల నియామకం

రాష్ట్రపతికి తెలంగాణా దళిత జాతుల సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 7

రాష్ట్ర సాంఘిక సేవాశాఖ మంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి బాయమ్మకు తెలంగాణా దళితజాతులసంఘం ప్రతినిధివర్గం ఒకటి ఈ నెల 6వ తేదీన రాష్ట్రపతిని కలుసుకుని మెమొరాండం సమర్పించినది

విదేశరాయబారులు, హైకమిషనర్లు వార్డెన్ అసైన్స్ తదితర హోదాలలో హరిజనులను నియమించాలని, గవర్నర్లుగా కూడా నియమించాలని ఈ మెమొరాండంలో కోరారు.

హరిజన శాసనసభను నిర్మించడానికి ప్రత్యేకంగా సాంఘిక సేవాశాఖ ఆధీనం హరిజన హౌసింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

నల్లజెండాల ప్రదర్శన చేయయత్నించిన సోషలిస్టుల అరెస్టు

హైదరాబాద్, జూలై 7 (పి.టి.ఐ)

ఆచార్ణ ఒప్పందంపట్ల నిరసనగా ప్రధానిశాస్త్రి ఎదుట నల్లజెండాలప్రదర్శన జరపప్రయత్నించిన ఆరుమంది సంయుక్త సోషలిస్టు కార్యకర్తలను నగరపోలీసులు ఈసాయంత్రం నిర్బంధంలోని తీసుకొన్నారు.

ప్రధానిశాస్త్రి ప్రాచీన వజ్రాల భాండాగారం నూతన భవనానికి ప్రారంభోత్సవం చేసినతరువాత రాజభవన్‌కు వెళ్ళేరోజున వస్తారన్న ఉద్దేశంతో రాజభవన్ రోడ్డువద్ద ఎస్.ఎస్.పి. కార్యకర్తలు నిలబడి, లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానిపదవికి రాజీనామా ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రధాని శాస్త్రి ఆమార్గాన రావడానికి ఒకగంటముందుగానే పోలీసులు ఈప్రదర్శకులను కట్టడిలోకి తీసుకొన్నారు.

నాగా శాంతి సంఘంలో మరో బ్రిటిష్ వ్యక్తి

అస్వస్థులైన స్కాట్ స్థానే నియామకానికి అజ్ఞాతోద్యమ వాయకుల విజ్ఞప్తి

షిల్లాంగ్, జూలై 7 (పి.టి.ఐ)

చికిత్స చేయించుకునే నిమిత్తం ఈనెలలో లండన్ వెళ్ళదలచిన రెవరెండ్ మైకేల్ స్కాట్ స్థానాన నాగా శాంతిచర్చలలో మరొక విదేశీపరిశీలకుడు పాల్గొనడానికి వీలుగా బ్రిటన్ నుండి మరొకరిని తీసుకురావాలని సూచిస్తూ శాంతిసంఘానికి నాగా అజ్ఞాతోద్యమ ప్రతినిధివర్గం ఒక లేఖ వ్రాసినది.

స్వస్థత చెందిన అనంతరం స్కాట్ తిరిగివచ్చే విషయంపై కూడా ప్రభుత్వం నుండి హామీ పొందాలనీ, ఇది కూడా 'చాలా ముఖ్యమైనదనీ' ఆప్రతినిధివర్గం పేర్కొన్నది.

"ఆయన ఇంగ్లండ్ వెళ్లకమునుపే ఈహామీపొంది మాకు తెలపాలి" అని ఆ ప్రతినిధివర్గం ఈలేఖలో పేర్కొన్నది.

ఈ లేఖపై ప్రభుత్వంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్టు రెవరెండ్ స్కాట్ చెప్పారు. ఉదరవ్యాధితో బాధపడుతూ ఇక్కడి వెల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్కాట్‌తో నేడు సమావేశమైన సందర్భంలో పైవిధంగా చెప్పారు.

నాగారాష్ట్రంలో శాంతిసంస్థాపనకు కృషిచేయడానికి సిద్ధంగా ఉన్నవారు ఇంగ్లండులో ఉన్నారనికూడా ఆయన అన్నారు.

పెద్దపల్లిలో పారిశ్రామిక శిక్షణ సంస్థ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

పెద్దపల్లి, జూలై 7

కరీంనగర్ జిల్లాకు చెందిన పెద్దపల్లిలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రథమ వార్షికోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ డి. అరోరా అధ్యక్షతన జరిగింది.

పారిశ్రామిక శిక్షణ సంస్థప్రిన్సిపాల్ శ్రీ ఎస్. పాండురంగరావు వార్షిక నివేదికను సమర్పించారు. ఇక్కడశిక్షణ పొందే అభ్యర్థులకు సాంఘిక సంక్షేమ శాఖ నుండి ఉపకార వేతనాలు మంజూరు చేయించడానికి కృషి చేయాలని ఆయన కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ అరోరా ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ ఇక్కడ శిక్షణ పొందుతున్న వారి నైపుణ్యాన్ని ప్రశంసించారు. వారు పట్టభద్రులు గాని కనీసం మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారుగాని కాక పోయినప్పటికీ నేడు దేశానికి మిక్కిలి అవసరమైన వృత్తి పనులలో నైపుణ్యం గలవారు ఇక్కడ తయారౌతున్నారని చెప్పారు.

ఆటలలో గెలుపొందినవారికి శ్రీమతి అరోరా బహుమతులు వంచి పెట్టారు.

శ్రీ ఎస్. ఇస్మాయిల్ హుసేన్ వందన సమర్పణ చేశారు.

ప్రకటన

ముమీరాబాదుకు చెందిన సత్తయ్య భార్య అంకం ఈశ్వరమ్మ మరియు లింగయ్యకుమారుడు అంకంరాజయ్యలు వరుసగా ఇంటి నెం 7-1-476 (అమీర్‌పేట) మరియు 6-3-688/1. 689. 690 (వంజగుట్ట) గృహములకు యజమానులు మరియు అచిరారి స్వాధీనంలో నున్నవి. పైయజమానుల సమ్మతి లేకుండా పైగృహములను అమ్ముట గాని లేక బదిలీచేయుటగాని చెల్లవు. చట్టబద్ధము కాజాలవు, అనులులోనికి రాజాలవు.

గోవిందరావు,

బి ఎ ఎల్. ఎల్. బి. అడ్వొకేట్
ఈడెన్‌గార్డెన్, హైదరాబాద్ [ఆం.ప్ర.]

(R-3343)

ఉబ్బసమునకు ఆశ్చర్యకరమైన మూలికా ఔషధం

రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ సంఘ సేవకులు మరియు రాజకీయ వాయకులు అయిన లేటు శ్రీ శంభూనాథ్ మనుమడు శ్రీ కేశవ్ మోహన్‌లాల్ గారిచే ఉబ్బసం నుండి విముక్తి చేయగల ఒక మూలికా ఔషధము (బీదవారికి) పంచిపెట్టబడుచున్నది. శ్రీ శంభూనాథ్ యీమూలికా ఔషధం ఒక సన్యాసి ద్వారా లభించినది. అప్పటి నుండి 40 సంవత్సరములు పైగా వారిచే ఉచితంగా పంచిపెట్టబడినది. వీరి నిస్వార్థ సేవకుగాను ప్రభుత్వం వారిచే పెన్షన్ యివ్వబడింది. శాని యీ కార్యమును తన మనుమలకు అప్పగించి సన్యసించారు. ప్రస్తుతం వీరి మనుమడు యీ కార్యక్రమమును కొనసాగిస్తూ సత్కార్యములకు సహాయపడవలసిందిగా భాగ్యవంతులను, బీదవారిని వీరు కోరుచున్నారు. మూడు డోసుల మూలికా ఔషధం తీసుకున్నంత మాత్రమునే దీర్ఘకాలం యీవ్యాధిచే బాధపడుతున్న వారితో సహా అనేక మంది ఉబ్బసం వ్యాధి గ్రస్తులు ఆవ్యాధి నుండి విముక్తి పొందినారు. వ్యాధి గ్రస్తులు మూలికా ఔషధం కొనుక ఇంగీతములో మాత్రమే వ్రాయవలెను

శ్రీ కేశవ్ మోహన్‌లాల్
5 హరలాల్ లేన్
బోరాబాగన్ పార్క్, కలకత్తా-6

రోగుల, డాక్టర్ల, మెడికల్ ప్రాక్టీషనర్ల వి రాశములచే ఉబ్బసంచే బాధపడువారి సహాయార్థం ప్రచురించబడినది.

(R-5266)

శుక్రవారం 9-7-1965

హైదరాబాద్-ఎ

40.5 మీ (740 కిలోసై)

ఉ 6-30 సు ప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: గోపి శాస్త్రి 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-20 గాంధీ మార్గము (విజయవాడ నుండి రిలే) 7.45 బెంగాలీ బాయ్: భయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతం: 8-30 పి. హేమకుసుమ: వీణ 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మ: 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండిరిలే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 విలాయత్ హుసేన్ ఖాన్ 2-30 ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ బి వరె 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సాహిత్యనందిని 9-45 బెంగాలీబాయ్ భయాల్, 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఈ నెల పాట 7-20 గాంధీ మార్గము 7-45 ఎస్. సి. సౌందరవల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలితసంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 8-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసారసమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానం 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 వీణ, నిలయ విద్యాంసుడు 12-15 వార్తలు: బాల్యశ్రీ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి: స్త్రీల కార్యక్రమం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి 7-45 సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లంలో వార్తలు 9-25 విశ్వామ సంగీతం 9-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే) 9-45 ఎస్. వి. సౌందరవల్లి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

కడప

265.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా: 6-00 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాతృకే)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

9-00 హైదరాబాద్ ఎ వరె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాతృకే)

11-45 హైదరాబాద్ ఎ వరె 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 హైదరాబాద్ ఎ వరె 2-10 వి. అంకయ్య, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి (విజయవాడనుండిరిలే) 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్ నుండి రిలే) 8-55 హైదరాబాద్ ఎ వరె 9-15 జే.త్రయ్యవదాలు: నిలయవిద్వాంసులు 9-30 హైదరాబాద్ ఎ వరె 9-45 వి. హేమకుసుమ: వీణ 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వాతావరణ సూచన; ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఈ నెల పాట 7-20 గాంధీ మార్గము 7-45 ఎస్. సి. సౌందరవల్లి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలితసంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 8-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసారసమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానం 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 వీణ, నిలయ విద్వాంసుడు 12-15 వార్తలు: బాల్యశ్రీ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి: స్త్రీల కార్యక్రమం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 జయభేరి 7-45 సంగీతకచేరి (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లంలో వార్తలు 9-25 విశ్వామ సంగీతం 9-30 సాహిత్యనందిని (హైదరాబాద్ నుండి రిలే) 9-45 ఎస్. వి. సౌందరవల్లి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి జనగణమన.

సమితి అభివృద్ధి పథకాల రచనకు సలహా సంఘం

బొంబాయి, జూలై 7 పిటిఐ

ప్రపంచ రాజ్యాలలో వచ్చే 10 వత్సరాలలో ఐక్యరాజ్యసమితి అభివృద్ధిని సాధించడానికి ధ్యేయంగా నిర్ణయించుకొనిన కాలంలో అభివృద్ధి పథకాలు రూపొందించే నిమిత్తం ప్రముఖ నిపుణులగల ఒక సలహా సంఘాన్ని సమావేశ పరచదలచినట్టు ఐక్యరాజ్యసమితి సెక్ర